ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 30, జూన్ 2025 16 పేజీలు



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16వ పేజీలో...



2వ పేజీలో...

# మోడీ నోట.. భద్రాద్రి ఐటీడీఏ మాట

- -భద్రాచలం ఏజెన్సీ మహిళల కష్టాన్ని, కృషిని కొనియాడిన పీఎం
- -వెల్లువెత్తుతున్న ఏజెన్సీ వాసుల హర్షాతిరేకాలు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నోట ... భద్రాచలం ఐటిడిఏ మాట వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ప్రస్తావిస్తున్న ప్రధాని భద్రాచలంలోని ఏజెన్సీ మహిళల కష్టాన్ని, కృషిని కొని యాడారు. ఈ సందర్భంగా ఏజెన్సీ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి..



2వ పేజీలో...

# కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన మంత్రి తుమ్మల

- ఆంధ్రాలో కలిసిన పంచాయతీలను తిరిగి తెలంగాణకు కేటాయించాలి
- విన్నవించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కొత్తగూడెం, జూన్ 29 – ప్రభాతవార్త:** పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసిన మంత్రి తుమ్మల ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క వున్న యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు మరియు పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని రాష్ట్ర మంత్రి తుమ్మల

# పాఠశాలల్లో.. ఎకో క్లబ్‌లు

- ఒక్కొక్క పాఠశాలలో ఒక క్లబ్ ఏర్పాటు
- జూలై 29 లోపు క్లబ్‌లు వేసేలా కార్యాచరణ
- ఏడు అంశాలపై ప్రచారం
- పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు చర్యలు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో క్లబ్ ల ఏర్పాటుపై దృష్టి సారించిన అధికారులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**
పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది. పర్యావరణము కాలుష్యం కాకుండా చూడాలి. పచ్చదనాన్ని పెంచినప్పుడు పర్యావరణం పరిరక్షించబడుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వము వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడంతో పాటు పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. నర్సరీలలో వివిధ రకాల మొక్కలను పెంచి వన మహోత్సవంలో భాగంగా నాటుతున్నారు. ఇప్పటికే ఆయా శాఖలకు మొక్కలు నాటే లక్ష్యాలను కేటాయించారు. మంచిగా

2 లో..

## పాఠశాలల్లో ఎకో క్లబ్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

వర్షాలు కురవగానే అన్నిచోట్ల మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టనున్నారు. అటవీ శాతము పెరిగినప్పుడే వర్షపాతం కూడా పెరుగుతుంది. ఈ క్రమంలోనే వర్షపాతాన్ని పెంచేందుకు మొక్కలు నాటి చెట్లను పెంచే చర్యలను చేపట్టారు. పచ్చదనాన్ని పెంచుతూ పర్యావరణాన్ని పరిరక్షించటం లక్ష్యంగా మొక్కల ప్రాధాన్యతతో పాటు వివిధ అంశాలపై విద్యార్థి స్థాయి నుంచి అవగాహన కల్పించేందుకు కేంద్ర విద్యా శాఖ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా నే ప్రతి పాఠశాలలో ఎకో క్లబ్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పర్యావరణ సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో విద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు ప్రభుత్వము ఎకో క్లబ్ లను ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. ఎకో క్లబ్ పర్ మిషన్ లైఫ్‌గా పిలవనున్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో కూడా కొత్త క్లబ్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. జూలై 29 నాటికి ఈ క్లబ్స్ ఏర్పాటు చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు. గత విద్యా సంవత్సరం ఏర్పాటు చేసిన ఎకోక్లబ్స్ ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. ఈ విద్యా సంవత్సరం మాత్రం సమర్థవంతంగా క్లబ్స్ నిర్వహించేలా పక్కా ప్రణాళికతో విద్యాశాఖ అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. కేటాయించిన అంశాల వారీగా విద్యా సంవత్సరం అంతా కార్యక్రమాలు నిర్వహించి అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలను ప్రత్యేక పోర్టల్ లో అప్లోడ్ చేయాలి. ఏడు అంశాలపై ప్రచారం చేయాల్సి ఉంటుంది. ఇంధన పొదుపు, నీటి పొదుపు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడొద్దు, సుస్థిర ఆహార వ్యవస్థ, వృధాను అరికట్టటం, ఆరోగ్యకరమైన జీవనం, విధానాన్ని అలవర్చుకోవడం, వ్యర్థాల రీసైక్లింగ్ కార్యక్రమాలను ప్రచారం చేయాల్సి ఉంటుంది. ఈ అంశాలను ప్రచారం చేయాలని కేంద్ర విద్యా శాఖ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయా జిల్లాల పరిధిలోని విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయడంతో ఏకో క్లబ్‌ల ఏర్పాటు ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్లబ్స్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. జూలై 29 లోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. క్లబ్ లను ఎలా ఏర్పాటు చేయాలో కూడా కేంద్ర విద్యా శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రతి తరగతి నుంచి చురుగ్గా ఉన్న నలుగురు, ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసి టీచర్లను పాఠశాల కమిటీ చైర్మన్ ను ఎకో క్లబ్ లలో భాగస్వామ్యం చేయాలి. పాఠశాలల యాజమాన్య కమిటీలు, ఉపాధ్యాయులు వీటిల్లో సభ్యులుగా ఉంటారు. ఈ క్లబ్ లను ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తారు. ఎప్పటికప్పుడు వారు మానిటరింగ్ చేస్తూ ఏడు అంశాలకు సంబంధించి ప్రచారం సక్రమంగా నిర్వహిస్తున్నారా తెలుసుకోవాలి. పలు సూచనలు సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర విద్యా శాఖ పేర్కొన్న ఏడు అంశాలకు సంబంధించిన కార్యక్రమాల ఫోటోలు వీడియోలు తీసి ప్రత్యేక వెబ్సైట్లో నమోదు చేయాలి. ఆయా పాఠశాలల్లో జులై 29 లోపు క్లబ్ లను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర విద్యా శాఖ పేర్కొన్న ఏడు అంశాలు ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నవి. ఇంధనాన్ని పొదుపు చేసే అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. ఇంధనం ఆదాతో కలిగే ప్రయోజనాలను వివరించాలి.

అదేవిధంగా నీటి పొదుపు చాలా అవసరం. కొందరు నీటిని వృధా చేస్తుంటారు. జరిగే నష్టాన్ని తెలియజేయాలి. ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలు వివరించాలి. ప్లాస్టిక్ వాడొద్దని సూచిస్తున్నప్పటికీ యధా ప్రకారము వాడుతున్నారు. కలిగే నష్టాలు తెలియజేయాల్సిన అవసరం ఎకోక్లబ్‌లపై ఉంటుంది. మానవుల జీవనంలో ఆహారము అనుదినము అవసరం. ఆహార కొరత ఉండకూడదు. సుస్థిర ఆహార వ్యవస్థతో కలిగే లాభాలు తెలియజేయాలి. ప్రతి అంశంలో వృధాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనము ప్రతి వ్యక్తి కి ఉండాలి. ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనం ప్రతి వ్యక్తిని ఎక్కువ కాలం జీవించేలా చేస్తుంది. వ్యర్థాల రీసైక్లింగ్ ప్రాధాన్యతను కూడా తెలియజేయాల్సి ఉంటుంది. ఈ ఏడు అంశాల ప్రాధాన్యత అందరికీ తెలిసేలా ఎకో క్లబ్ లు ప్రచారం చేయాల్సి ఉంది.

## భారత ప్రధాని నరేంద్రమోడీ నోట... భద్రాచలం ఐటిడిఏ మాట

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇటీవల ప్రజలకు దగ్గరవ్వాలనే ఉద్దేశ్యంతో మన్ కీ బాత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం 123వ ఎపిసోడ్ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ ... మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మంత్రం భారతదేశానికి కొత్త భవిష్యత్తును సృష్టించడానికి సిద్ధంగా ఉందని, మన తల్లులు, సోదరీమణులు, అమ్మాయిలు నేడు తమకే కాకుండా మొత్తం సమాజానికి కొత్త దిశను సృష్టిస్తున్నారని అన్నారు. “తెలంగాణలోని భద్రాచలం మహిళల విజయం గురించి తెలుసుకుంటే మీరు కూడా సంతోషిస్తారని, ఈ మహిళలు పొలాల్లో కూలీలుగా పనిచేసేవారని, వారు తమ జీవనోపాధి కోసం రోజంతా కష్టపడి పనిచేసేవారని అని తెలిపారు. నేడు ఆ మహిళలు చిరుధాన్యాలు శ్రీఅన్న నుండి బిస్కెట్లు తయారు చేస్తున్నారని, ఈ బిస్కెట్లు హైదరాబాద్ నుండి లండన్ దాకా “భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్” అనే పేరుతో వెళ్తున్నాయని తెలియజేశారు. భద్రాచలం మహిళలు స్వయం సహాయక బృందంతో అనుసంధానమై శిక్షణ పొందారని అన్నారు. మిత్రులారా! ఈ మహిళలు మరో ప్రశంసనీయమైన పని చేశారని కొనియాడారు. వారు “గిరి శానిటరీ ప్యాడ్లు” తయారు చేయడం ప్రారంభించారని, కేవలం మూడు నెలల్లో వారు 40,000 ప్యాడ్‌లను తయారు చేసి పాఠశాలలు, సమీపంలోని కార్యాలయాలకు పంపిణీ చేశారని.. అది కూడా చాలా సరసమైన ధరకు.. ఇది అభినందనీయమైన అంశమని పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రి అమీత్‌షాను కలిసిన మంత్రి తుమ్మల

(మొదటి పేజీ తరువాయి..)



నాగేశ్వరరావు కోరారు. నిజామాబాద్ లో కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమయింది. ఇదివరకే రాష్ట్రంలోని నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, నేడు దాని ప్రధాన కార్యాలయాన్ని నిజామాబాద్ లో ప్రారంభించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గౌరవ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు మరియు నిజామాబాద్ ఇంచార్జ్ మంత్రి సీతక్క గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నిజామాబాద్ కి పసుపు బోర్డు ప్రకటించి, దాని కార్యాలయాన్ని కూడా ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున కృతజ..తలు తెలిపారు. అలాగే పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పసుపు రైతులు తమ పంటను కనీస మద్దతు ధరకు అమ్ముకునే విధంగా ధరలలో స్థిరికరణ తేవాలన్నారు. అందుకోసం పసుపు పంటకు కనీస మద్ధతు ధర ప్రకటించాలని, మార్క్‌ఫెడ్, నాఫెడ్ వంటి సంస్థల ద్వారా నేరుగా కొనుగోళ్లను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పసుపు ప్రధానంగా పండే ప్రాంతాలలో డ్రైయింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు నిర్మాణానికి కేంద్ర నిధులను కేటాయించాలన్నారు. రైతుల వద్దనే పసుపు పాలిషింగ్, గ్రేడింగ్ యంత్రాలను అందుబాటులోకి తేవడం ద్వారా మార్కెట్ విలువ పెరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అధిక కర్క్యూమిన్ శాతం, వ్యాధి నిరోధకత, ఎగుమతులకు అనుకూలత కలిగిన విత్తన రకాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తూ, ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక పసుపు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పసుపు సాగు యాంత్రీకరణ, విలువ ఆధారిత గొలుసు అభివృద్ధిపై ఐసీఏఆర్, యూజీసీ మద్దతుతో పరిశోధనలకు తోడ్పాటు కల్పించాలని, భౌగోళిక సూచిక (జీఐ) ఆధారంగా తెలంగాణ పసుపును అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రాండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. పసుపు పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు డాక్యుమెంటేషన్‌ను సరళీకరించడం, అంతర్జాతీయ వాణిజ్య డెలిగేషన్లు, ఎగ్జిబిషన్లలో రైతుల పాల్గొనడాన్ని ప్రోత్సహించాలన్నారు. పసుపు రైతులకు వారి స్థానిక భాషల్లో సలహాలు అందించే విధంగా మొబైల్ యాప్ లు అభివృద్ధి చేయాలని, విలువ ఆధారిత, సేంద్రీయ సాగు, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పసుపు సాగులో కార్మిక వ్యయాన్ని తగ్గించేందుకు ఎన్ఆర్ ఈజీఎస్ పథకంతో సమన్వయం చేయాలన్నారు. పసుపు రంగ అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు, ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రస్తుత పసుపు సాగు పరిస్థితులపై బేస్‌లైన్ సర్వేను చేపట్టి, వచ్చే ఐదు సంవత్సరాల కోసం ప్రణాళికను రూపొందించాలని అన్నారు.ఏపిలోని నాలుగు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి. ఏపి పునర్విభజన చట్టం 2014 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన యాటపాక, కన్నాయిగూడం, పిచుక లపాడు మరియు పురుషోత్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని లేఖ ద్వారా కోరారు. భద్రాచలం పట్టణం తెలంగాణలో కొనసాగుతుండగా, యటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం అనే గ్రామ పంచాయతీలు (17 రెవెన్యూ గ్రామాలు) విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారని, వీటి వలన అనేక పరిపాలనా, అభివృద్ధి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణం మరియు తెలంగాణ ప్రధాన మండలాల మధ్య రవాణా అంతరాయం ఏర్పడుతుందని, భద్రాచలంలోని విద్యాసంస్థల్లో చదివే గిరిజన విద్యార్థులకు రాకపోకల్లో మరియు రెండు రాష్ట్రాల చెక్‌పోస్టుల వల్ల గిరిజనులు, వాణిజ్య వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతం కావడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహణకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని, ఎందుకంటే దేవస్థానం భూములు ఏపీ పరిధిలో ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు, ఆ గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తగిన చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎసిపి స్థానంలో ఎ.ఎస్.పి

**రాత్రికి రాత్రే ఎసిపి బదిలీపై భిన్నాభిప్రాయాలు**

**ఉత్తర్వులు రావడంతో ఏకకాలంలో భాద్యతలు**

**మంత్రి కోరారికి గడ్డుకాలం రానుందా**

**స్వపక్షంలో విపక్షాలదే పై చేయి కానుందా**

**పోలీసు శాఖనుండే మార్పులు ఆరంభమా**

**తూర్పు అధికారపార్టీ నేతల్లో గంధర గోళం**

*వరంగల్ క్రైం జూన్ 29 ప్రభాతవార్త*

వరంగల్ డివిజన్ పరిధిలో ఏసీపిని స్థానచలనం చేసి అదే స్థానంలో ఏ ఎస్ పి క్యాడర్ అధికారిని నియమించడం రాజకీయంగా సామాజికంగా చర్చ నీయాంశంగా మారింది. ఒక ఐపీఎస్ అధికారిని డివిజన్ పరిధి అధికారిగా నియమించడం పోలీస్ శాఖలో అరుదుగా జరుగుతుందని పోలీస్ వర్గాల్లో నగర ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గత ఏడాదిగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కొండా సురేఖ దంపతుల వర్సెస్ స్వపక్ష కాంగ్రెస్ నేతలతో మాటల యుద్ధం కొనసాగుతోంది. కొండా దంపతులు ఒకవైపు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ పార్టీ ముఖ్య నేతలు మరోవైపుగా వర్గ రాజకీయం రాజుకుంటుంది. ఈ క్రమంలో కొండా దంపతుల వ్యవహార శైలి పార్టీ రాష్ట్ర అధిష్టానానికి తలనొప్పిగా మారుతుందని స్వపక్షంలోని విపక్ష నేతలు ఫిర్యాదులు చేశారు. గత కొన్ని నెలలుగా అధికార పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు ఎమ్మెల్యేలపై ఇతర నేతలపై ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ నష్టం వాటిల్లుతుందని బహిరంగంగానే వాదోప వాదనలు తారాస్థాయికి చేరాయి. గత నాలుగు రోజుల క్రితం రాష్ట్ర అధిష్టానం మేరకు క్రమశిక్షణ కమిటీ కొండా దంపతులకు నోటీసులు జారీ చేయడం కొండా దంపతులకు సవాలుగా మారింది. క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన కొండ మురళీధర్ రావు అడిగిన ప్రశ్న దాటేయడం కమిషన్ కమిటీ మరో నోటీసు జారీ చేయడం ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలో సంచలనంకు చోటు చేసుకుంది. ఇదే అదునుగా వరంగల్ డివిజన్ ఏసీపి అధికారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు తీసుకున్న అధికారి అదే రోజు బాధ్యతలు స్వీకరించడంపై జిల్లా రాజకీయాల్లో గందరగోళంగా మారింది. జిల్లా ఇన్చార్జి మంత్రితోపాటు ఉమ్మడి జిల్లా నేతలు మమ్మల్ని టార్గెట్ చేశారని కొండా దంపతుల వాదనలకు ఐపిఎస్ స్థాయి అధికారి నియామకం బలాన్ని చేకూర్చింది. ఒకవేళ స్వపక్షంలోని విపక్ష నేతలది పైచేయిగా మారితే కొండా వర్గీయులకు గడ్డుకాలంగా మారే అవకాశం ఉందని పార్టీలోని కొందరు శ్రేణులు అభిప్రాయ పడుతున్నారు. ఏది ఏమైనా వరంగల్ తూర్పు నియోజకవర్గం కేంద్రంగా కొండా దంపతుల రాజకీయ వ్యూహం స్వపక్ష విపక్ష ప్రతిపక్షాలకు హార్ట్ టాపిక్ గా మారింది.

## ఆరెగూడెం పాలకేంద్రం చైర్పర్సన్ గా నాగలగాని అండమ్మ

*చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామం లోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో రెండు డైరెక్టర్ స్థానాలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఆయా స్థానాలకు డైరెక్టర్లుగా కొలను యాదమ్మ, సాపిడి సత్తమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు అందరూ కలిసి నూతన చైర్పర్సన్ గా నాగలగాని అండమ్మను ఎన్ను కున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్, డైరెక్టర్లను గ్రామస్తులు, నాయకులు, పాడి రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల జానయ్య, నాయకులు నాగంపల్లి కిషోర్, సప్పిడి నర్సిరెడ్డి, మురాల శేఖర్, సాపిడి యాదగిరి, రాచమల్ల తిరుమలయ్య, కొలను సత్తిరెడ్డి అరూరి నరసింహ, మోటే పవన్, ధరణి, శ్రీనివాస్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లవెల్లంల పాలకేంద్రం చైర్మన్ గా బత్తుల ప్రవీణ్

*చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘానికి ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఆయా స్థానాలకు డైరెక్టర్లుగా నకిరేకంటి చిన్న అంజయ్య, జనగాం అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు అందరూ కలిసి నూతన చైర్మన్ గా బత్తుల ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లను గ్రామస్తులు, నాయకులు, రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్



**కట్టంగూర్, జూన్ 29, ప్రభాతవార్త** యువత క్రీడలపై దృష్టి సారించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని దుగినవెల్లిలోని ఎస్సీ కాలనీలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులతో కలిసి కాసేపు ఆటలాడాలి. ఈ సందర్భంగా ప్రసన్న రాజ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి విషయాలపై దృష్టి సారించాలని, క్రీడల్లో మంచి ప్రావీణ్యం సాధించి మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. మత్తుపానీయాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలన్నారు. యువత తమ బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి క్రీడల ద్వారా తమ బ్రతుకు మార్గాన్ని మార్చుకొని జీవితంలో ఉన్నతవంతులుగా స్థిరపడాలని ఆకాంక్షి ంచారు. యువతకు అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, పిఏసియస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి మండల కేంద్రంలో నేతివిద్యాసాగర్ జన్మదిన వేడుకలు

పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 29** కేతేపల్లి మండల కేంద్రంలో మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ



కార్యక్రమంలో పాల్గొన్న వారు కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీరంజాన్ రెడ్డి,మట్టి సల్మాన్, జటంగి వెంకట నరసయ్య మహేందర్ రెడ్డి, జోగి రెడ్డి, యాదవ్, పరుశయ్య, ఆవుల నిర్మల వెంకటేశ్వర్లు, మంగమ్మ, వీరాచారి ముత్తయ్య,రవి, ఇతర కాంగ్రెస్ యూత్ నాయకులు, అందరూ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి శాసనమండలి మాజీ చైర్మెన్ నేతి విద్యా సాగర్ పుట్టినరోజు వేడుకలు

పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్!!



**ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 29** తెలంగాణ తొలి శాసనమండలి మాజీ చైర్మన్ నీటి విద్యాసాగర్ జన్మదిన సందర్భంగా వారి స్వగృహంలో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నామిరెడ్డి కృష్ణారెడ్డి, చత్రపతి ,బడుగుల శేఖర్, దుర్గయ్య మాద లింగస్వామి పెరుమల్ల శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి శ్రీనివాస్, యాదగిరి, రాజా శేఖర్, పందిరిసతీష్, నకిరేకంటి మధు,తదితరులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

## లింగస్వామి పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ రేముడాల లింగస్వామి కుమారుడు గణేష్ ఇటీవల మృతి చెందాడు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, గుడిపాటి లక్ష్మీనరసింహ, సాగర్ల గోవర్ధన్, ఇబ్రహీం, పాల శివ, సిలువేరు శేఖర్, వనమా నిఖిల్, గంగాపురం గణేష్, చొల్లేటి శ్రీకాంత్, మోబిన్ తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## రెండు లారీలు ఢీ

**- లారీ డ్రైవర్‌కు గాయాలు**

వైరా, జూన్29, ప్రభాతవార్త:



వైరా మండలం సోమవరం గ్రామం సమీపంలో రెండు లారీలు ఢీకొని ముందున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి వైరా రిజర్వాయర్ ప్రధాన కాల్వలోకి దూసుకుపోయింది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. దీంతో తృటితో ప్రమాదం తపినపందని ఊపిరి పీల్చుకున్నారు. రాజమండ్రి నుంచి జగ్గయ్యపేట వెళుతున్న రెండు లారీలు సోమవరం గ్రామం ఆంజనేయస్వామి దేవాలయం రిజర్వాయర్ ప్రధాన కాల్వ సమీపంలో ప్రమాదవశాత్తు ఒకదాని వెనక మరో లారీ ఢీకొనడంతో ప్రమాదవశాత్తు ముందున్న లారీ కాల్వలోకి దూసుకుపోయింది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.

## గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్టు

**- పరారీలో మరో ముగ్గురు**

**- కారుతో పాటు 11.100 కేజీల గంజాయి పట్టివేత**

**- వివరాలు వెల్లడిస్తున్న సీఐ సతీష్‌కుమార్**

పాల్వంచ క్రైం, జూన్ 29 – ప్రభాతవార్త:



నిషేధిత గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు పారిపోయిన మరో ముగ్గురిని గంజాయితో పాటు కారును పాల్వంచ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రం నుంచి ఖమ్మానికి అక్రమంగా కారులో గంజాయిని తరలిస్తుండగా ముగ్గురు వ్యక్తులను 11.100 కేజీల గంజాయిని పాల్వంచ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం సాయంత్రం పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిలో రెజీనా స్కూల్ సమీపంలో పట్టణ ఎస్ఐ సుమన్, సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతున్నారు. ఈ సమావేశంలో ఒరిస్సా నుంచి ఖమ్మంకు ఏపీ 28 సీఎల్ 3399 నెంబర్ గల రెనాల్ట్ డస్టర్ కారులో నిషేధిత గంజాయి ని తరలిస్తున్న చింతకాని మండలం నాగులంచ గ్రామానికి చెందిన కందిమల్ల శ్రీహరి, అదే గ్రామానికి చెంది ఖమ్మంలోని శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో పనిచేస్తున్న వెన్నెల గడ్డ రాకేష్ రెడ్డి , బోనకల్లు మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన షేక్ జావిద్ లు పట్టుబడ్డారు. ఇదే కారులో ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు పోలీసుల నుంచి తప్పించుకొని పారిపోయారు.పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకొని విచారించిన అనంతరం ఇట్టి ముగ్గురు వ్యక్తుల వద్ద నిషేధిత గంజాయి11.100 కేజీ లు, నేరానికి వీరు ఉపయోగించిన కార్ తిశి 28 దిలి 3399 ను, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని, అనంతరం నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచారని సీఐ తెలిపారు.

# గోదావరికి జలకళ

## -పరవళ్ళు తొక్కుతున్న గోదావరమ్మ

## -క్రమంగా క్రమంగా పెరిగిన గోదావరి నీటిమట్టం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :





భద్రాచలం పట్టణంలో గోదావరి నీటి మట్టం ఆదివారం సాయంత్రం లోపు క్రమంక్రమంగా పెరుగుతూ వచ్చింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు ఈ నీటి మట్టం పెరుగుతూ వచ్చిందని సీడబ్ల్యూసీ అధికారులు అంచనా వేశారు. ఆదివారం ఉదయం 4 గంటల సమయంలో 5 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం సాయంత్రం 6 గంటల సమయానికి 8.3 అడుగులకు చేరుకుంది. దీంతో గోదావరమ్మ పరవళ్ళు తొక్కుతూ జలకళను సంతరించుకోవడంతో గోదావరి నది వద్ద పుణ్యస్నానమాచరించడానికి వచ్చిన భక్తులు కన్నులారా తిలకించి పులకరించారు. కొందరు మత్స్యకారులు గోదావరమ్మకు పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా భక్తులు గోదావరి అంచనా తెలియక స్నానం కోసం గోదావరిలో లోతుకు వెళ్ళే వారిని గజ ఈతగాడు కరుకుప్రసాద్ బృందం అప్రమత్తంగా ఉండి భక్తులకు సేవలందించారు. జూన్ మాసం ప్రవేశించిన కొద్ది రోజులకే ఈ రీతిలో గోదావరి నిండుకుండలా ప్రవహించేదని, కానీ ఈ సారి కొంత ఆలస్యం అయిందని పలువురు స్థానికులు, సందర్శకులు పేర్కొన్నారు.

# విద్య, వైద్యాన్ని ఉచితంగా అందివ్వాలి

## - టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు డిమాండ్ చేశారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బుటారి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలు తమ సంపాదనలో సుమారు 70శాతం పైబడి విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారని, అందువలన ఆర్థికంగా ఎదగలేక, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, తమ ఆదాయ వనరులను బట్టి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను ఎంచుకుంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రభుత్వ అధీనంలో అందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయ విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థలను నియంత్రించకుండా, నిర్మూలించకుండా విద్యారంగాన్ని బాగు చేస్తామని పాలకులు తెలపడం ప్రజలను వహించడమే అవుతుందని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణ్యంగా ఉపాధ్యాయుల నియామకాలు, సౌకర్యాల కల్పన ప్రభుత్వాలు అందించాలని కోరారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 15న నియమింపబడిన డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల జీతముల చెల్లింపులపై సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. అధికారంలోకి రావడానికి ప్రస్తుత పాలకులు ఉద్యోగులకు తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని పెండింగ్ బిల్లులను, నాలుగు డిఏలను తక్షణం చెల్లించాలని, నూతన వేతన స్కేళ్ళు అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, నగదు రహిత చికిత్సలు ఉద్యోగులకు అందించాలని, జీవో 317 అమలు వలన నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, మూతబడిన 6 వేల పాఠశాలలను తెరిపించాలని, ప్రతి గ్రామానికి ఒక ప్రాథమిక పాఠశాలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సమ్మె చేసిన సమగ్ర శిక్ష, ఉద్యోగుల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన సిఆర్టి ల సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అనుసరించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం.రామాచారి జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, టి.సత్తిబాబు, జి.గంగరాజు లు పాల్గొన్నారు.

# విజయవంతమైన గ్రామ సంఘం పదాదికారులకు శిక్షణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఐకేపీ ఆధ్వర్యంలో స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో గ్రామ సంఘం పదాదికారుల శిక్షణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సెర్ప్ తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ వసంత సేన పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామ సంఘం పాలక వర్గం ప్రతినిధులు సంఘాల బలోపేతానికి కృషి చేయాలని, సమావేశాలు, పుస్తక నిర్వహణ, ఆర్థిక లావాదేవీలు గ్రామ సంఘం సమావేశంలోనే జరగాలని, అలాగే క్రమం తప్పని సమావేశాలు తప్పకుండా నిర్వహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు అధ్యక్షురాలు విజయశ్రీ, కార్యదర్శి సీతమ్మ, కోశాధికారి సుశీల,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రంగారావు,ఏపియం(ఐబి),మండల ఏపియం హేమంతిని,సిఆర్పిలు విజయలక్ష్మి, విజయ,సి.సి.ప్రసాద్, నర్సింహారావు, కృష్ణ, కోటేశ్వరరావు, రమణ కిషోర్ మరియు యం.యస్.అక్కౌంటెంట్ రాము పాల్గొన్నారు.

# నేడు దుమ్ముగూడెం మండలంలో ఉచిత వైద్యశిభిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

నేడు దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామంలో గల పీహెచ్‌సీ నందు ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిభిరం నిర్వహించనున్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్ భద్రాచలం, వికాస తరంగిణి భద్రాచలం, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయువు వంటి స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిభిరం ఉదయం 9 గంటల నుంచి మొదలై, మధ్యాహ్నం 3 గంటలకు వరకు జరగనుంది. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ... క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారికి క్యాన్సర్ చికిత్సలో ప్రఖ్యాతి గాంచిన ఎమ్ఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ బృందం ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి ఉచిత చికిత్స సేవలు అందించడం జరుగుతుందని, అదేవిధంగా ఉచితంగా నోటి, గర్భకోశ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేసి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కంటి చూపు తక్కువ ఉన్న వారిని పరీక్షించి అవసరమైన వారికి ప్రఖ్యాతిగాంచిన పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ బృందంచే ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ కంటి ఉచితంగా చికిత్స సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. కావున ఆపరేషన్ చేయించుకోదలచిన వారు తమ వెంట ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, రెండు జతల బట్టలు, ఒక గ్లాస్‌ను తెచ్చుకోవాలని సూచించారు. కావున దుమ్ముగూడెం మండల ప్రజలు ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

## -ఐటిడిఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# కుంజా నాగయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల ప్రముఖుడు కుంజా నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా ఆయన దశదినకర్మలు ఆదివారం పైడాకులమడుగు గ్రామంలోని ఆయన నివాసం వద్ద జరగగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ముందుగా నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి తన సంతాన సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు

## -మహాన్యూస్ టీవీ ఛానల్ కార్యాలయంపై దాడి హేయమైన చర్యలు... సీపీయం

సారపాక, ప్రభాతవార్త ::



ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని, మహాన్యూస్ టీవీ ఛానల్ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య అని, దీనిని సీపీయం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ ద్వారా తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని, అది కొందరికి నచ్చని యెడల అది అబద్ధం ప్రచారం అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చునని,కానీ ఛానల్ కార్యాలయంపై దాడి చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో ఎవరికి వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు లేదన్నారు. స్వేచ్ఛను భయపెట్టే చర్యలు ప్రజాస్వామ్యం విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. అలాంటి దాడుల్ని చట్ట పరువైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

# మాకు న్యాయం చేయండి...

**- మొర్రెడు వాగులో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ల కరెంటు షాక్ తగిలి మా కుమారుడు మరణించాడు**

**- కలెక్టర్‌ను కలిసిన మేడి సోమశేఖర్ తల్లిదండ్రులు**

**కొత్తగూడెం, జూన్ 29 – ప్రభాతవార్త:**



గత నెల ఈతకు వెళ్లి కరెంటు షాక్ తగిలి చనిపోయిన మేడి.సోమశేఖర్ తల్లిదండ్రులు అయినా మేడి హరి, తల్లి మేడి ప్రశాంతిలు తమకు న్యాయం చేయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు మొర పెట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే... గత నెల మే 29 కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్ నగర్ వద్ద గల ముర్రేడు వాగులో గత నెల మే 19 వ తారీఖున ఈతకు వెళ్లిన కుర్రాలలో తమ కుమారుడు మేడి సోమశేఖర్ అదే వాగులో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ మోటార్లు అమర్చడం వలన విద్యుత్ మోటార్ల షార్ట్ సర్క్యూట్ వలన కరెంట్ షాక్ తగిలి నా కుమారుడు మరణించినాడు. అని న్యూ గొల్లగూడెం, తలక్ష్మీదేవిపల్లి మండలం నివాసి అయిన మేడి.సోమశేఖర్ తండ్రి అయిన మేడి. హరి తెలియజేసినాడు. కానీ లక్ష్మీదేవిపల్లి పోలీస్ వారు సరియైన విచారణ జరపకుండా కుమారునికి ఈత వచ్చినప్పటికీ ఈత రాక నీళ్లు మింగి చనిపోయాడని ధ్రువీకరించి తమకు అన్యాయం చేశారని ఎవరైతే వాగులో విద్యుత్ మోటార్లు అమర్చారు వారిపై కేసు నమోదు చేయకుండా వదిలేశారని కావున కేసు రి ఎంక్వయిరీ జరిపి తమ కుమారుడి మరణానికి కారణమైన వాగులో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ మోటార్లు అమర్చినటువంటి వారు ఎవరైతే ఉన్నారో వారిపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని, కేసు సరియైన దర్యాప్తు చేయకుండా నిర్లక్ష్యం వహించినటువంటి పోలీస్ వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విన్నవించడం జరిగింది.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కార్మికుల మృతికి సంతాపం తెలిపిన ఐఎన్‌టీయూసీ

**రుద్రంపూర్, జూన్ 29 – ప్రభాతవార్త:**



రుద్రంపూర్ గ్రామ నివాసి నిమ్మల రాంచందర్ గత కొన్ని నెలల క్రితం రోడ్ ఆక్సిడెంట్ కు గురై కోమాలోకి వెళ్లడం జరిగినది. హైదరాబాద్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటూ తుది శ్వాస విడవడం జరిగినది. రాంచందర్ పాల్వంచ లోని పాండురంగాపురం లో వున్న రాంచందర్ కూతురు ఇంటికి రాంచందర్ మృత దేహాన్ని ఉంచడం జరిగినది. ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, వారి మిత్ర బృందం తో రాంచందర్ పార్ధివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది. రామవరం పంజాబ్ గడ్డ నివాసి జె వి ర్ ఓసీ లో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న రవీందర్ అనారోగ్య కారణాలతో చనిపోవడం జరిగినది. పంజాబ్ గడ్డ లోని వారి నివాసానికి వెళ్లి రవీందర్ పార్ధివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది. ఆయన వెంట ఎస్ కె గౌస్, చిలక రాజయ్య, పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య,సీతారామ రాజు, నాగేశ్వరావు, రాజేశ్వర్ రావు, కీర్తి కుమార్, నక్కడపు విజయ్, మోతుకు రాజేశ్వర్ రావు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రామవరం సింగరేణిలో పారిశుద్ధ్య సమస్యలు - ప్రజల్లో ఆందోళన

**కొత్తగూడెం టౌన్, జూన్ 29 – ప్రభాతవార్త:**





రామవరం సింగరేణి ఏరియా సివిల్ విభాగంలో ఒక సింగరేణి సూపర్వైజర్‌తో పాటు ముగ్గురు ప్రైవేటు గుమ్మస్తాలు విధులు నిర్వర్తిస్తున్నారు. వారంలో ఒక్కో రోజుకు ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని పారిశుద్ధ్య కార్మికులను పంపించడమే కాకుండా, వాస్తవంగా వారు పని చేస్తున్నారా లేదా అనే విషయాన్ని పర్యవేక్షించే వ్యవస్థ లేకపోవడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది.ఎక్కడి చెత్త అక్కడే, కాలువలు నిండిన డ్రైనేజీలు, మిగిలిన ప్లాస్టిక్, గడ్డి చెట్లు – ఇవన్నీ వర్షాకాలంలో మసకబారిన ఆరోగ్య పరిస్థితులకు కారణమవుతున్నాయి. బ్లీచింగ్ పౌడర్ వేసే పనులు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా మెయిన్ రోడ్ పక్కన ఉన్న సింగరేణి ఉమెన్స్ హాస్టల్ పరిసరాలు గడ్డి, చెట్లతో నిండిపోయి ఉన్నాయి. ఇంటర్ కాలేజీలు ప్రారంభమయ్యాక విద్యార్థినులు హాస్టళ్లకు వస్తున్నారు. అలాంటి సమయంలో హాస్టల్ చుట్టూ పారిశుద్ధం లేకపోవడం ఆరోగ్యపరంగా ప్రమాదకరం అనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.స్థానికుల ప్రకారం, "సూపర్వైజర్ ఉన్నా పర్యవేక్షణలో లోపం, కార్మికుల పని తీరుపై లెక్కలు లేకపోవడం వల్ల సమస్యలు అధికమయ్యాయి. రామవరం ఏరియాను సీజనల్ వ్యాధుల నుండి రక్షించాలంటే అధికారులు మరింత చురుగ్గా స్పందించాలి" అని ప్రజలు కోరుకుంటున్నారు.ఇకనైనా రామవరం సివిల్ డిపార్ట్‌మెంట్ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి, ప్రతి వార్డులో పారిశుద్ధ్యాన్ని పటిష్ఠంగా నిర్వహించి, ఆరోగ్య విపత్తులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను చాటి చెపుదాం

**- మన పండుగలను మనం రక్షించుకుందాం**

**- మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం**

**- జై గణేష్ భక్తి సమితి వైస్ ప్రెసిడెంట్ రాయల వీరన్న పిలుపు**





**కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :**

సంస్కృతి సంప్రదాయా లను చాటి చెబుతూ మన పండుగలను మనం రక్షించు కుందామని జై గణేష్ భక్తి సమితి కామేపల్లి మండలం జాస్తిపల్లి వైస్ ప్రెసిడెంట్ రాయల వీరన్న పిలుపు నిచ్చారు.మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యత అన్నారు.మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కా పాడాల్సి న బాధ్యత పై ఆదివా రం జాస్తిపల్లి గ్రామంలో నిర్వ హించిన అవగాహన కార్యక్ర మంలో జై గణేష భక్తి సమితి జిల్లా అధ్యక్షులు గోపి గొర్రె, జిల్లా కార్యదర్శి దయాకర్ పాల్గొని ప్రసంగించారు.మట్టి వినాయకుడిని పూజించే కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.కామేపల్లి మండల అధ్యక్షులు చల్ల సాయికుమార్ గ్రామస్తులు, భక్తులు, యువకులు అందరూ వరసిద్ధి మట్టి విగ్రహాన్ని పూజిస్తారని వారికి తెలియజేశారు.జాస్తిపల్లి యు వత జిల్లా సమితికి,జిల్లా అధ్య క్షులు గోపి,సెక్రెటరీ దయాకర్, మండల అధ్యక్షులు చల్లా సాయికుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాస్తిపల్లి వైస్ ప్రెసిడెంట్ రాయల వీరన్న తో పాటు,ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవేండ్ల కోటేశ్వరరావు,సోషల్ మీడియా సెక్రెటరీ రాయల శ్రీను,కన్వీనర్ బి.సాయి, కాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నా రు.

# జర్నలిస్టుల నిరసన

**కొత్తగూడెం, జూన్ 29 – ప్రభాతవార్త:**




మహాన్యూస్ కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా కొత్తగూడెంలో జర్నలిస్టులు కదం తొక్కారు. అన్ని పత్రికల జర్నలిస్టులు ఆదివారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలిపారు. దాడిలో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంంలో అన్ని పత్రికల జర్నలిస్టులు, జర్నలిస్టు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి జూన్ 29 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్ లో ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాలనుఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ఆదివారం సందర్శించారు. మైనారిటీ గురుకులపాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న భోజన సౌకర్యాలు వారి వసతి సౌకర్యాలను ఎమ్మెల్యే దంపతులు స్వయంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మోటిక్, ఛార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయో లేదో స్వయంగా వారు పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. మైనార్టీ విద్యార్థులతో మధ్యాహ్నం ఎమ్మెల్యే దంపతులు కలిసి సామూహికంగా భోజనాలు చేశారు. చిన్నారి విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు విద్యార్థులకు ఓ తల్లి లా ఆప్యాయతగా భోజనం స్వయంగా తినిపించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్లను త్వరలో పరిశీలిస్తానని కాంట్రాక్టర్ హాస్టళ్లకు సప్లై చేస్తున్నటువంటి సరుకులు నాణ్యత గా వచ్చే విధంగా అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఆమె వెంట ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సొసైటీ చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు జరిగే కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధానం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 29 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావుల పిలుపుమేరకు ఈ నెల 30వ తేది సోమవారం నాడు ఉదయం 11 గంటలకు జరగనున్న ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామం దగ్గర గల సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ 2 వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి 18 వేల కోట్ల రూపాయలతో సుమారు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని 10 శాతం పనులు మిగిలి ఉండగా 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత 18 నెలలుగా ఈ యొక్క ప్రాజెక్టు పనులను పట్టించుకోవడం మానేసిందని కానీ గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలంలోని పూసుగూడెం వద్ద నిర్మించిన పంప్ హౌస్ 2 వద్దకు వచ్చి హంగు, ఆర్భాటాలతో సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం ఆ తర్వాత మిగిలిన 10 శాతం పనులను చేయించకపోవడం ఈ ప్రాంత రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని, అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు సాగునీటిని ఈ జిల్లా రైతులకు ఇవ్వకుండా



ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నియోజకవర్గాలకు, వారి జిల్లాకు మరియు నల్గొండ జిల్లాకు తరలించకపోవడం బాధాకరమని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటువంటి సాగునీరు అందుబాటులో లేదని సీతారామ ప్రాజెక్టు నీరు వస్తేనే ఇక్కడి రైతులకు సాగునీరు అందుతుందని ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సాగర్ జలాలు అందుబాటులో ఉన్నా గాని భద్రాద్రి జిల్లా నుండి సాగునీరు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా తరలించుకుపోవడం బాధాకరమని తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ఆతరువాతే ఖమ్మం, నల్గొండ జిల్లాలకు తీసుకువెళ్లాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 30వ తేదీన కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమం అనంతరం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు దశల వారీగా తీవ్ర ఆందోళనలు చేపడుతామని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు తాడూరి రజాక్, కోరం చంద్రశేఖర్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, చిర్రా వెంకన్న, ఎర్రబడి శ్రీను, శ్రీకాంత్ నాయక్, సురేష్, కోటా రాంబాబు, బి ఆర్ ఎస్ నాయకులు మునీర్, మెరుపు రమేష్, రాజవరపు మురళి, తంబళ్ల శ్రీనివాస్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు చేయూత నివ్వడం సామాజిక బాధ్యత

## - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 29 – ప్రభాతవార్త:**



కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి చేయూతనివ్వడం సామాజిక బాధ్యత అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాకాల పాటి కృష్ణయ్య కళాపీఠం ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక కేటీపీఎస్ సీతారామ కళ్యాణ మండపంలో రెండవ రోజు ఆదివారం కార్యక్రమాల్లో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని హాజరైన కళాకారులకు ప్రశంసా పత్రాలు, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కళల పట్ల రోజురోజుకు ఆదరణ కరువు అవుతున్న ప్రస్తుత తరుణంలో కళలను ప్రోత్సహించే విధంగా నాటకోత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారం పట్ల తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని కొత్వాల అన్నారు.

### - "కొత్వాల, బీఆర్ఎస్ అధ్యక్షులు రాజు గౌడ్ కు సన్మానం"

సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా కొత్వాల తో పాటు హాజరైన బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ లను నిర్వాహకులు శాలువా షీల్డ్ లతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంగీతం, జానపద, శాస్త్రీయ ప్రదర్శన కోలాటాలు, అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పాకాల పాటి రోశయ్య చౌదరి, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, దండోరా శ్రీను, ఎల్లా గౌడ్, డిష్ నాగేశ్వరరావు, జొన్నాడ కృష్ణ, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, బాలస్వామి, మోహన్ కృష్ణ, సత్య శ్రీ, పిట్టల కృష్ణ, షేక్ ఖాసిం, హరినాథ్, ధర్మరాజుల శంకర్రావు, జొన్నాడ వీరాచారి, గడ్డం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న నాటక పోటీలు

**పాల్వంచ టౌన్, జూన్ 29 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా పాకాల పాటి క్రిష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నాటక పోటీలు ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం పాల్వంచ శ్రీ సీతారామ కళ్యాణమండపం నందు



రంగస్థల పౌరాణిక చారిత్రక నాటకం సీతా కళ్యాణం నుంచి లక్ష్మణుడు ఏకపాత్రలో ఖాసిం ప్రేక్షకులని అలరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ గౌడ్ రోశయ్య చౌదరి కొత్వాల శ్రీనివాస్ కొండ వెంకన్న వెంకటేశ్వరరావు చేతులమీదుగా ప్రశాంస పత్రం తీసుకోవటం జరిగింది.

# కామేపల్లిలో వర్షం

**కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :**

కామేపల్లి లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.ఉదయం నుంచి మబ్బులు కమ్ముకొని ఉండగా సాయంత్రం సమయంలో వర్షం కురిసింది.వర్షం కారణంగా విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.నిన్న మొన్నటి వరకు వరుణుడి రాక కోసం ఎదురుచూసిన రైతన్న లు వర్షం కురవడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.






# పలు శుభకార్యాల్లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ టౌన్, జూన్ 29 – ప్రభాతవార్త:**

పెద్దమ్మ గుడి మాజీ చైర్మన్ వజ్రాస్ హోటల్,లాడ్జి,బ్యాంక్వెట్ హాల్ అధినేత మహిపతి రామలింగం. వజ్రమని దంపతుల ముని మనుమడు మహిమతి శ్రీనివాసరావు, కమల ల మనవడు మహిపతి ప్రవీణ్ కుమార్,హరిత ల కుమారుడు జతిన్ సాయి పంచ కట్టు వేడుకల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. అదే విధంగా పాత పాల్వంచ నివాసి గార సూర్యారావు,గౌరీ దంపతుల పుత్రిక నాగలక్ష్మి పుష్పాలంకరణ మహోత్సవంలో కొత్వాల,సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మహిపతి రామలింగం, మహిపతి శ్రీను, కొండం వెంకన్న, మంతపురి రాజు గౌడ్, కొత్వాల సత్యనారాయణ, కాల్వ భాస్కరరావు, కందుకూరి రాము, వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, కాపర్తి వెంకటాచారి, జొన్నాడ కృష్ణ, మహిపతి రమేష్, మహిపతి నాగేందర్, దండోరా శ్రీను, గజ్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలకు భంగం కలిగిస్తూ హక్కులు కాలరాస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## - సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్



**ములకలపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :**

పోడు సాగుకు ఆటంకం కలిగిస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. ములకలపల్లి మండల కేంద్రంలో పోడుసాగుదారుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో పోడు సాగు చేసుకునే హక్కు గిరిజనులకు ఉంటుందని, ఆ హక్కులకు భంగం కలిగిస్తూ పదే..పదే సాగుదారులకు ఆటంకం కలిగిస్తూ దాడులకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారులు అటవీ హక్కుల చట్టం గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. పోడుభూమి సాగు చేస్తూ గ్రామసభ ఆమోదం పొందిన ప్రతి గిరిజన రైతుకు హక్కు కల్పించాలని చట్టం చెబుతుండగా ఫారెస్ట్ అధికారులు మాత్రం ఇవేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, చట్టాలని దిక్కరిస్తున్నారన్నారు. ఇకనైనా పోడు సాగుదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా, సాగుకు ఆటంకం కలిగించకుండా ఉండాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఊకంటి రవికుమార్, నాగబాబు, రమణ, చుక్కయ్య, లక్ష్మి, వెంకటమ్మ, రాములమ్మతదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత: సూరంశెట్టి

మధిర జూన్ 29 ప్రభాతవార్త :

రాజ్యాంగ పరిరక్షణ దేశంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో మధిర మండలం లోని చిలుకూరు, మాటూరుపేట, మాటూరు గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా కిషోర్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు లు మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజి ని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అంకితం ఇచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా లు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తూ సమాజాన్ని కులమతాలుగా వర్గీకరిస్తూ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నాయన్నారు. ఈ తరుణంలో ఇటువంటి వినాశనకరమైన విధానాలు అవలంబిస్తున్న నాయకులు ఈ దేశానికి అవసరం లేదని, రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకొని మన భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. తెలంగాణ




రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకే కాకుండా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టి కులమత తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తూ న్నారని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణరెడ్డి చిరువేరు బుచ్చిరామయ్య మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ పోచేపల్లి సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ, తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, ఎటికల కృష్ణారావు, న్యాయవాది నెల్లూరి రవి, సీనియర్ నాయకులు మాదాల రామారావు, నాగిరెడ్డి, మాదాల రాంబాబు, కోలా శంకర్రావు, ధనిశెట్టి భాస్కర్ పుట్టా పుల్లారావు, కోలా శ్రీను, విజయలక్ష్మి అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఓపికను పరీక్షించకండి

**- మీడియా ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గులేని రాజకీయాలు చేస్తుంది**

**- కేటీఆర్‌పై వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తే ఊరుకొనే ప్రసక్తే లేదు..**

**- మధిరలో షాడో ఎమ్మెల్యేలుగా కొందరు చలామణి అవుతున్నారు**

**- మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు**

బోనకల్, ప్రభాతవార్త :

రాష్ట్రంలో 420 పరిపాలన కొనసాగుతుంది అని,మీడియా ముసుగులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై చేస్తున్న తప్పుడు ఆరోపణలను మధిర నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఖండించారు. ఆదివారం బోనకల్ మండలం రావినూతల గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరాచక రాజకీయాలను సాధారణ జనజీవనంలోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలు చేతగాక, ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి తప్పుడు ప్రచారాలను సృష్టించి మీడియా



ముసుగులో మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్నారని కమల్ రాజు తీవ్ర విమర్శలు చేశారు. పత్రికా స్వేచ్ఛ పేరుతో తప్పుడు వార్తలు రాస్తాం అంటే తెలంగాణ సమాజం ఊరుకోదు అని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధి పథంలో ముందుకెళ్తే, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని దివాళా తీసే ప్రయత్నం చేస్తున్నారు అని లింగాల కమల్ రాజు అన్నారు. అదేవిధంగా మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క అనుచరుల ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నాయి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను వాడుకొని మధిరలో రాజకీయం చేయాలని చూస్తే ఊరుకొనే ప్రసక్తే లేదు అని కమల్ రాజు హెచ్చరించారు. కేసులతో బిఆర్ఎస్ నాయకులు భయపడట్లేదని లేనిపోని ఆరోపణలు చేస్తూ వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారని కమల్ రాజు మండిపడ్డారు. ఈ మీడియా సమావేశంలో బోనకల్ మండల పార్టీ అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున, సీనియర్ నాయకులు బంధం శ్రీనివాస్ రావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బానోతు కొండ, వేమూరి ప్రసాద్, పార ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, రవి, ఏడుకొండలు, రవి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# రావుల లక్ష్మారెడ్డి మృతదేహానికి, గుడిదే సుబ్బయ్యలకు నివాళులు అర్పించిన సిపిఐ

బోనకల్, ప్రభాతవార్త :

బ్రాహ్మణపల్లి గ్రామంలో సుదీర్ఘ కాలం పోస్టు మాస్టర్ గా పనిచేసి శనివారం అనారాగ్యం తో మృతిచెందిన పోస్ట్ మాస్టర్ రావుల లక్ష్మారెడ్డి మృతదేహానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల పాటు నిజాయితీగా విధులు నిర్వహించిన లక్ష్మారెడ్డి బ్రాహ్మణపల్లి గ్రామంలోనే కాక మండలోని అధికారుల, ప్రజల మన్ననలు పొందారని ఆయన గుర్తుచేశారు. సిపిఐ సానుభూతి పరుడుగా ఉంటూ పార్టీ నిర్ణయాలు,కార్యక్రమాలలో పాలుపంచుకొనేవండన్నారు. తన విలువైన చూచనలు ఇస్తూ బ్రాహ్మణపల్లి గ్రామ అభివృద్ధి లో సైతం ముందున్నదన్నాడు . ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేస్తున్నాము. అనంతరం సిపిఐ బ్రాహ్మణపల్లి గ్రామ శాఖా కార్యదర్శి గుడిదే కృష్ణ తండ్రి గుడిదే



సుబ్బయ్య దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఎదుగుదల కు సుబ్బయ్య సాకారం మరువలేనిదని అన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామాన్ని పునర్నిర్మానించడంలో సుబ్బయ్య సోదరులతో అప్పటి సర్పంచ్ కొంగరప్పయ్యకు ఆయన సహకరించారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల నాయకులు మడుపల్లి వెంకటేశ్వర్లు, వంగల నరసింహ, తదితరులు ఉన్నారు .

# రోడ్లపై ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లు నడపవద్దు: ఎస్సై రామారావు

వైరా, జూన్29, ప్రభాతవార్త:

రోడ్లపు ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లు నడపవద్దని, ట్రాక్టర్ల యజమానులు సహకరించాలని వైరా ఎస్సై పి.రామారావు అన్నారు. శనివారం వైరా ఎస్సై రామారావు మాట్లాడుతూ ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపై తిప్పడం వలన రోడ్లు పాడైపోతాయని, దాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని,గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ముఖ్యంగా



పాడైపోతాయని దీనిని ప్రతి ఒక్క ట్రాక్టర్ నిర్వాహకులు గమనించాలని ఆయన అన్నారు. మన రోడ్లను మనమే కాపాడుకోవాలని వ్యవసాయ కాలం ప్రారంభమైన నేపద్యంలో వరి నాట్లు సమయంలో ముఖ్యంగా ట్రాక్టర్ నిర్వాహకులు ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపైకి రానివద్దని వ్యవసాయ భూములు ఉన్న వద్దకి ట్రాక్టర్లు తీసుకెళ్లి ఆ ప్రాంతంలోనే ఫుల్‌వీల్స్ ఫిట్ చేసుకొని తొక్కించుకోవాలని ఆయన సూచించారు. ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్సై రామారావు తెలిపారు.




# అభివృద్ధి పనుల పై అపోహలు వద్దు...

**- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో మల్లు నందిని**

**- పాల్గొన్న టిడిపి సీపీఎం కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు**

మధిర, జూన్ 29, ప్రభాతవార్త :



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై ఎటువంటి అపోహలు పడవద్దు అని డిప్యూటీ సీఎం వాళ్ళు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పేర్కొన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు మీడియా తో పట్టణంలో రూ.129 కోట్ల అంచనా తో నిర్మాణం చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. మున్సిపల్ నరేష్ రెడ్డి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. ప్రధానంగా డ్రైన్ వాటర్ సరఫరా కి సంబంధించి చాంబర్ల నిర్మాణ నిర్మాణం పైప్ లైన్ల ఏర్పాటు ప్రతి ఇంటి నుండి ఛాంబర్ కు అనుసంధానం ప్రక్రియపై వివరణ ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం చేపడుతున్న ఈ ప్రాజెక్టు కాలుష్య రహిత వ్యవస్థగా పట్టణానికి మేలు చేసేదిగా ఉండనున్నదని వెల్లడించారు. కాగా నిర్మాణం కోసం చేపడుతున్న పనులలో నాణ్యత లోపాలు ఉన్నాయని, పర్యవేక్షణ లేకపోవడం వలన పనులు చేస్తున్న వారి నుండి సమన్వయం లేని పరిస్థితులు పనుల జాప్యానికి కారణం అవుతున్నాయని, తద్వారా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి ఇబ్బందులకు గురి కావలసిన పరిస్థితులు నెలకొంటున్నాయని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాపినేని రామనరసయ్య వెల్లడించారు. మధిర పట్టణానికి సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యగా మారిన డ్రైనేజీ నిర్మాణం పై ప్రత్యేక దృష్టితో నిధులను కేటాయించి చేపడుతున్న ఈ పనులపై నిరంతరం ప్రత్యేక అధికారి పర్యవేక్షణ అవసరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. ప్రత్యేకించి వర్షాకాలంలో ప్రాధాన్యతపరంగా త్వరితగతిన నిర్మాణం చేపట్టే సిసి రోడ్లు కలిగిన ప్రాంతాలలో మాత్రమే పనులు కొనసాగించాలన్నారు. టీచర్స్ కాలనీ తో పాటు పలు కాలనీలలో అస్తవ్యస్తంగా తీసిన తవ్వకాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని తక్షణమే ఆయా ప్రాంతాలలో పనులు పూర్తి చేసి రహదారి పునరుద్ధరణ చేయాలని పలువురు సూచించారు. తమ దృష్టికి తీసుకు వచ్చిన ప్రతి అంశంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చర్యలు చేపడతామని, ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా పనులను పూర్తిచేసేలా చర్యలు చేపడతామని డి ఈ నరేష్ రెడ్డి తెలిపారు. చివరగా మల్లునందిని మాట్లాడుతూ, మధిర పట్టణ అభివృద్ధి కి సంబంధించి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క చొరవతో కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న పనులపై ప్రజలు రాజకీయ పార్టీలు సానుకూలమైన సూచనలను సలహాలను అధికారులకు సూచించాలని, అభివృద్ధి పనులు ఈ ప్రాంత పురోభివృద్ధికి దోహదపడతాయని ఆ దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. పనుల సందర్భంగా తాత్కాలికంగా ఏర్పడే సమస్యల పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని మల్లు నందిని విక్రమార్క సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్రీమన్య, కృషి ఇన్ఫ్రా మేనేజర్ ప్రకాష్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, నేత్ర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం

**-ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

**-స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని ఉద్ఘాటన**



భద్రాచలం, ప్రభాతవార్త :

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్‌లు అన్నారు. ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన క్లబ్ జటావు, వికాస తరంగిణి వార్ల అధ్వర్యంలో యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ వారి బృందం పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ బృందంల సహకారంతో భద్రాచలంలోని కూనవరం రోడ్ నందు గల మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు నేత్ర శస్త్ర చికిత్స శిబిరాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ...




భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్నారని, అదే విధంగా గర్భకోశ వ్యాధులు, రొమ్ముల్లో గడ్డలతో మహిళలు బాధపడుతున్నారని ఇటువంటి పేద ప్రజల, ఆదివాసీ గిరిజనుల ఆరోగ్యం సంరక్షించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిబిరాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ .. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరము నిర్వహించుటకు యంయన్ క్యాన్సర్ ఆసుపత్రి వారు, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారు ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం మారు మూల ప్రాంతాలకు వారి బృందాలను పంపించడం అభినందనీయమని కొనియాడారు. భద్రాచలం డివిజన్లో పుట్టుకతో వచ్చు రక్తహీనత, సికిల్సెల్ ఎనిమియా. తలసేమియా వ్యాధిని పూర్తిస్థాయిలో పరీక్షలు చేసి, రక్తదాన శిబిరములను నిర్వహించి, ఈ వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రణాళిక చేపడతామని తెలిపారు. అదే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. అదే విధంగా రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎన్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ... డా.యం. శ్రీనివాసులు డైరెక్టర్ యంఎన్ క్యాన్సర్ ఆసుపత్రి, డా.జి, కృష్ణారెడ్డి ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రి సూపరింటెండెంట్ వార్ల సహకారంతో ఈ శిబిరం నిర్వహించగలిగామని, వారికి ధన్యవాదాలు తెలుపుతూ, మారుతి నర్సింగ్ కాలేజి విద్యార్థినులు, సిబ్బంది 210 గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి సర్వే జరిపారని తెలిపారు. ఈ శిబిరంలో 650 మందిని కంటి చూపు తక్కువగా ఉన్న వారిని పరీక్షించి, 326 మందిని కేటరాక్ట్ కంటి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసినట్లు వివరించారు. అదే విధంగా 17 మంది పురుషులలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు పరీక్షించారని, 92 మంది మహిళలో గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న వారిని పరీక్షించి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు పరీక్షలు నిర్వహించినారని, 16 మందికి మోమోగ్రఫీ పరీక్షలు నిర్వహించి బ్రెస్టు క్యాన్సర్ నిర్ధారరణ కొరకు పరీక్షలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భద్రాచలం కె.దామోదర్రావు, యంవిఐ భద్రాచలం యస్.వెంకటపుల్లయ్య, ఎ.జగదీష్, డా బి. సుబ్బరాజు, డా.వి.జయభారతి, యస్.ఎన్.వి. రామారావు, డా.యం.మధు మోహన్ రెడ్డి, క్యాన్సర్ నిపుణులు, డా.పి, ప్రజ్ఞా, క్యాన్సర్ నిపుణులు కమలా రాజశేఖర్, నక్కా వెంకన్న యాదవ్, టి.సిద్ధులు, జిఎస్ శంకర్రావు, కె.అబ్రహం, వి. కామేశ్వరరావు, బోగాల శ్రీనివాసరెడ్డి, చారుగుళ్ళ శ్రీనివాస్, బి.వెంకటరెడ్డి, ఆది, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :





భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధుసూదన్ ఆచార్యులు... ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# ప్రవేట్ కాంటాక్ట్ కు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల

**-ప్రమాదకరంగా ఐరన్ రాడ్లు**

**-విద్యార్థుల ఆట స్థలములో ఐరన్ బుట్టలు**

**-ప్రమాద అంచులో ఆటలాడుకుంటున్న విద్యార్థులు**

**-విద్యుత్ అక్రమంగా వాడుకుంటున్న కాంట్రాక్టర్**

**-అంతా ప్రధాన ఉపాధ్యాయుడు కనచన్నలో జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపణలు**






చంద్రుగొండ ప్రభాతవార్త :

మండలంలో బెండలపాడు ప్రభుత్వ పాఠశాల ఏదో ఒక రకంగా వార్తల్లోనికి ఎక్కుతూనే ఉంది గతంలో సమయపాలన పాటించడం లేదని వార్తల్లోనికి ఎక్కితే ప్రస్తుతం అంతకన్నా ఎక్కువగా తన సొంత ఇంటిలా ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్ ఇస్తున్న కాసులు కోసమో లేక ఆ గ్రామంలో అధికార పార్టీ నాయకుల కు తలొగ్గి, నాడో..... తెలియదు కానీ ఏకంగా ఆ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్ కు అన్ని తానై తను చదువులు చెబుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఆటలాడుకుంటున్న ఆటస్థలంనీ ఆ కాంట్రాక్టర్కు అప్పజెప్పి మళ్లీ వార్తల్లోనికి ఎక్కినాడు. వివరాల్లోనికి వెళ్తే......చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో అదే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కాంట్రాక్ట్ తీసుకున్న ప్రవేట్. కాంట్రాక్టర్కు ఆ పాఠశాలలో ఆ కాంట్రాక్టర్కు చెందిన ఐరన్ రాడ్లు ఐరన్ ప్లేట్లు తో పాటు కంకర కలిపి భారీ వాహనాలకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాలను అప్పజెప్పినట్లు సమాచారం దీంతో ఆ కాంట్రాక్టర్ తన ఇష్టం వచ్చినట్లుగా విద్యార్థులు ఆటలు ఆడుకునే స్థలములో పెద్దపెద్ద రాడ్లను ముక్కలు ముక్కలు కోస్తూ గృహ నిర్మాణానికి ఐరన్ బుట్టలు కట్టి వందల సంఖ్యలో నిల్వ చేసినాడు మరో ప్రక్క ఐరన్ ప్లేట్లు కంకర కలిపి భారీ వాహనాల మధ్యలో ఈ సంవత్సరం పాఠశాలలు పున ప్రారంభం కాక ముందు నుండే వాడుకుంటూ పాఠశాలలు ప్రారంభమైన అక్కడ్నుంచి తొలగించకపోవడంతో విద్యార్థులు పాటలు నేర్చుకోవడం విద్యార్థుల తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే కంటే ప్రమాదం జరగకముందే ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న కొందరు విద్యార్థులను ప్రవేట్ పాఠశాలలకు పంపిస్తున్నట్లు తెలుస్తుంది ఉపాధ్యాయులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది ఆటలాడే సమయంలో విద్యార్థులు ఆదమరిసి అక్కడే ఉన్న ఐరన్ రాడ్లపై పడి ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అదే కాకుండా అక్కడే తిరుగుచున్న కంకర కలిపి బారి వాహనాల చక్రాల కింద ఆ చిన్న హృదయాలు నలిగిపోయే ప్రమాదాన్ని ఊహించుకోవడమే కష్టంగా ఉంది ఇంత ప్రమాద అంచులో విద్యార్థులకు చదువులు నేర్పుతున్న ఉపాధ్యాయులు ... వీటన్నిటికీ సూత్రధారి ఎవరు అనేది తెలియాలంటే జిల్లా విద్యాధికారి మండలంలో బెండలపాడు లో ప్రభుత్వ పాఠశాల ను తనిఖీ చేస్తే అసలు నిజాలు బట్టబయలాయి అవుతాయని గ్రామస్తులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు ఇది ఇలా ఉంటే ఐరన్ కట్ చేసేందుకు వాడుతున్న మిషిన్లకు విద్యుత్ అక్కడే పైన వెళ్తున్న విద్యుత్ లైన్లకు బహిరంగంగా తగిలించి విద్యుత్తుని చోరీ చేస్తున్నట్లు తెలుస్తుంది ఈ క్రమంలో ఐరన్ కు విద్యుత్ సరఫరా అయితే ఇక విద్యార్థుల సంగతి చెప్పనవసరం లేదనుకుంటా ఊహాకి అందని విధంగా ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో ఉన్న ఐరన్ రాడ్లను ఐరన్ ప్లేట్లను వాహనాలను తొలగించి వీటికి అనుమతించిన ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు ఇదే విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఫోన్ చెయ్యగా ఫోన్ కలవలేదు అదేవిధంగా విద్యుత్ చోరీ పై సంబంధిత లైన్మెన్ ఎవరిని కోరగా మా దృష్టికి రాలేదని తెలపడం కోసం మెరుపు





# ఐటీడీఏ భద్రాచలం పేరును భారత ప్రధాని ప్రస్తావించడం హర్షణీయం

**-మిల్లెట్ బిస్కెట్ల ఘనత జాతీయస్థాయి వరకు తీసుకుని వెళ్ళి మన జిల్లాకు,భద్రాచలం ఐటిడిఏ గుర్తింపు తెచ్చారు**

**-కష్టపడిన మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**-గిరిజనులు ప్రపంచంతో పోటీ పడాలి**

**-వ్యాపారం అధిక లాభాలు గడించి ఆర్థికంగా ఎదగాలి**

**-మహిళలు ఐక్యమత్యంతో కష్టపడాలి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్, ట్రైనీ కలెక్టర్ సొరబ్‌శర్మ, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

నిరుద్యోగులైన గిరిజన యువతులు ప్రపంచంలో పోటీపడి డిమాండ్‌ను బట్టి వ్యాపారం చేసి నష్టపోకుండా అధిక లాభాలు పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలోని వైటిసిలో గిరిజన యువతులు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి యువతులకు వ్యాపారం లోని మెలకువలు సలహాలు సూచనలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ... మీ గ్రామాలలోని మహిళల డిమాండ్‌ను బట్టి బట్టలు డిజైనింగ్ చేయాలని, మహిళలందరూ ఐకమత్యంగా ఉండి ముక్కోటి శ్రీరామనవమి పండుగల సమయంలో మీరు తయారు చేసిన డిజైన్లను అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పిస్తానని,కుట్టు శిక్షణ నేర్చుకున్న యువతులకు హైదరాబాద్ పంపించి బొంబాయి మరియు పూణే రాష్ట్రాల నుండి వచ్చిన ఫ్యాషన్ డిజైనర్ తో మమేకం చేసి కొత్త కొత్త డిజైన్లు తయారు చేసే విధంగా శిక్షణలు ఇప్పించి హైదరాబాదులోని శిల్పారామంలో ప్రత్యేకంగా మీరు తయారు చేసిన బట్టల డిజైన్లను అమ్ముకునే విధంగా అవకాశం కల్పిస్తానని అన్నారు. ఉత్సాహవంతులైన మహిళలకు మీ గ్రామంలోని అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ పాఠశాలల పక్కన కుట్టుమి షన్లకు సంబంధించిన వర్క్ షెడ్డు ఈజీఎస్ ద్వారా కట్టించుకొని ఇటు పిల్లల ఆలనా పాలన మరియు మీ యొక్క బట్టలు కుట్టుకునే వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు క్లస్టర్ వారిగా గ్రూప్స్ తయారు చేయించి మూడు క్లస్టర్లకు కలిపి ఎంబ్రాయిడరీ కి సంబంధించిన పెద్ద మిషన్ ఇప్పించడానికి కృషి చేస్తానని మహిళలందరూ ఎంబ్రాయిడరింగ్ శిక్షణ తీసుకొని నిష్ణాతులు కావాలని అన్నారు. అనంతరం పిఎంఆర్సి కార్యాలయం సందర్శించి కార్యాలయంలో గిరిజనులకు సంబంధించిన అన్ని రకాల సంక్షేమ పథకాల పెయింటింగ్ డిజైనింగ్ వేయించాలని, ముఖ్యంగా గిరిజనులకు పంపిణీ చేసే సంక్షేమ పథకాలు పోడు భూములకు సంబంధించిన జాబితా, నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణలు ఇప్పించే జాబితా మరియు గిరిజనులకు అన్ని విధాల ఉపయోగపడే అన్ని జాబితాలు రూపొందించి ప్రదర్శించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడానికి ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం, శానిటేషన్ పనులు, టాయిలెట్స్ బాత్రూమ్స్, డ్రైనేజీ సమస్యలు లేకుండా పనులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శ్రీరామ జాయింట్ లియాబిలిటీ మిల్లెట్ బిస్కెట్ యూనిట్ ని సంప్రదించి ఇక్కడ తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్ల ఘనత జాతీయస్థాయి వరకు వెళ్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఐటీడీఏ భద్రాచలం పేరును భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించడం చాలా ఆనందంగా ఉందని, అందుకు మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తితో ఎటువంటి కల్తీ లేని ఆర్గానిక్ తినుబండారాలు తయారు చేసి మ్యూజియం మరియు దేవస్థానంకు వచ్చే భక్తులకు అందించాలని అన్నారు. మిల్లెట్ బిస్కెట్లు తయారీ కొరకు కొనుగోలు చేసే ముడి సరుకుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్ బిస్కెట్లకు అవసరమయ్యే రాగులు, సజ్జలు, నెయ్యి ఇతర వస్తువులు బయట నుండి కాకుండా మన పంట పొలాలలో రాగులు సజ్జలు పండించుకోవాలని, నెయ్యిని మాత్రం మన గ్రామాలలోనే పశుసంపద ఎక్కువగా ఉన్నందున స్వచ్ఛమైన నెయ్యిని కొనుగోలు చేసుకోవాలని మహిళలకు సూచించారు. అలాగే మిల్లెట్ బిస్కెట్లకు సంబంధించిన బ్రాండింగ్ స్టిక్కర్లు సెలెక్ట్ చేసి ఐటిడిఏకు మంచి గుర్తింపు వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం మిల్లెట్ బిస్కెట్ తయారీ గ్రూప్ మహిళలు ప్రపంచమంతట భద్రాచలం ఐటిడిఏ తరపున మిల్లెట్ బిస్కెట్ల తయారీకి సంబంధించిన అంశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతగా పిట ఛాంబర్ లో ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ లకు మిల్లెట్ బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏసీఎంవో రమేష్, టి ఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, ఆర్ ఐ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ, మిల్లెట్ బిస్కెట్ తయారీ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, మంగ వేణి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణాలు పూర్తి అయిన విడుదల కాని నిధులు

**-విద్యుత్ సౌకర్యం లేని బజ్జ తండా గ్రామపంచాయతీ**

**కారేపల్లి జూన్ 29 ప్రభాతవార్త :**

పల్లెల్లో సకల సౌకర్యాలు కల్పించి ప్రగతిబాటలో నడిపిస్తూ పట్టణాలకు వలసలు అరికట్టాలని అప్పటి తెలంగాణ ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్య నిర్వహణ, వీధిదీపాల ఏర్పాటుతో పాటు పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు నిర్మించి పల్లెలు పట్టణశోభను సంతరించుకునేలా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. మొదటి, రెండు విడతల పల్లెప్రగతి కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగిపోయినా మూడు, నాలగవ విడతలకు వచ్చే సరికి నిధుల సమస్య ప్రతిబంధకంగా మారింది. ప్రభుత్వం నిధులు విడుదల చేసినా ఫ్రీజింగ్ విధించడంతో పనులు చేపట్టిన సర్పంచులకు, కాంట్రాక్టర్లకు బిల్లులు అందక ఆస్తులు అమ్ముకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. పనులు పూర్తిచేసి కొందరు అప్పుల బాధతో అల్లాడుతుంటే నిధులు లేక పెట్టిన డబ్బు చేతిక రాక అర్థాంతరంగా పనులు నిలిపివేసినవారు మరికొందరున్నారు. పల్లె ప్రగతి పనులు






పూర్తిచేయాలంటూ ఆనాడు జిల్లా కలెక్టర్ల ఒత్తిడి పెరిగిపోవడంతో పనులు పూర్తి చేసి సర్పంచులు దిక్కుతోచని స్థితిలోపడిపోయారు. నేడు నూతన ప్రభుత్వం పూర్తి చేసిన పనులకు నిధులు విడుదల చేస్తారని వేయి కళ్ళతో మాజీ సర్పంచులు వీక్షిస్తున్నారునూతన పంచాయితీ కార్యాలయాల నిర్మాణం చేపట్టాలని అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు అప్పులు తీసుకొచ్చి నిర్మాణాలు పూర్తిచేసిన పంచాయితీ కార్యాలయాలపై బకాయిల భారం అధికం కావడంతో నిర్మాణాలు పూర్తిచేసిన సర్పంచులకు నేడు పెనువారంగా మారింది నిర్మాణాలు కొంతమేర పూర్తిచేసిన మాజీ సర్పంచులు కాంట్రాక్టర్లు కు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పలువురు ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు ఏడాదిగా బిల్లుల కోసం నిరీక్షిస్తున్న నేటికీ విడుదల కాకపోవటం తో దిక్కు తోచని స్థితిలో సర్పంచులు కొట్టుమిట్టాడుతున్నారు సింగరేణి మండలం లో 16 పంచాయతీ కార్యాలయాలు నిర్మాణాలు చేపట్టగా బజ్జ తండా పాత కమలాపురం గ్రామపంచాయతీలు నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవాలు జరిగాయి బజ్జ తండా పంచాయతీ లు మంజూరు చేసిన 20 లక్షల రూపాయలకదనంగా మరో రెండు లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తయింది కానీ విద్యుత్ సరఫరా ఇవ్వాలంటే అదనంగా డిడి చెల్లించాల్సి ఉన్న పంచాయతీలో నిధులు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది

ప్రస్తుతం గ్రామపంచాయతీ భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో ఇబ్బందికరంగా మారింది కార్యాలయంలో ఏర్పాటుచేసిన లైట్లు ఫ్యాన్లు అలంకారప్రాయాలుగా మారాయి విద్యుత్ శాఖ చొరవ తీసుకొని విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉంది అదేవిధంగా కాంపౌండ్ వాల్ లేకపోవడం కార్యాలయం ఆవరణలో నాటిన చెట్లకు రక్షణ కరువైంది 2023 డిసెంబర్లో బజ్జ తండా గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకొని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో ప్రారంభించడం జరిగిందికానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి బిల్లు కూడా రాలేదని, ఈ విషయంపై ఆఫీసర్లను అడిగితే ప్రభుత్వం నుంచి మంజూరు కావాల్సి ఉందని చెబుతున్నారని మాజీ సర్పంచ్ బానోత్ సంధ్యారాందాస్ వాపోయారు. నిర్మాణాల దశలో ఉన్న కార్యాలయాలకుఅయితే ఇప్పటివరకు ఏ పంచాయతీకి నిధులు విడుదల కాకపోవడం ఆర్థికంగా సంబంధిత మాజీ సర్పంచులు కాంట్రాక్టర్లు నానా ఇబ్బందులు పడుతున్నారుఇప్పటివరకు స్లాబ్ పూర్తి కాగా ఫ్లోరింగ్, కరెంట్ పనులు పెండింగ్లో ఉన్నాయి. ఇప్పటివరకు గుట్ట కింద గుంపు మోట్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులకు రూ.16లక్షలకు పైగా చేసినా ప్రభుత్వం రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో అప్పులు తెచ్చి పనులు చేశామని, వాటిని వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్ ఎట్టి రజని రామారావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణపు పెండింగ్ బిల్లులు విడుదల అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు..




# ప్రజా ప్రభుత్వానికి కోయ చలక రైతులు పాలాభిషేకం

**రఘునాథపాలెం, జూన్ 29, ప్రభాతవార్త :**

రఘునాథపాలెం మండలం కోయచలకలో రైతు భరోసా డబ్బులు , కొత్తగా రేషన్ కార్డులు అందరికీ వచ్చినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పూర్ణ మండల కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు సీతారాములు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా బాస్కెట్బాల్ టీం ఎంపికలు

**ఖమ్మం కల్చరల్, జూన్ 29, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా బాస్కెట్బాల్ అండర్ 18 బాలబాలికల జట్టు ఎంపికలు పూర్తి బాలురు హర్ష విష్ణు రెడ్డి హర్షవర్ధన్ చత్రపతి శివాజీ చరణ్ చేతన్ లోహిత్ అయాన్ నహిత కౌశిక్ బిట్టు బాలికలు దర్శిని జోషిత ఆన్ సి జాబ్ ఇన్ లాస్య మోనిక అఖిల్ రామకృష్ణ భవతి లిఖిత లు ఎంపికయ్యారు పదోవ తెలంగాణ జూనియర్ అంతర్ జిల్లా బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ గద్వాల జిల్లా ఉట్నూర్ లో జులై 11 నుండి 13 వరకు జరుగు పోటీల్లో పాల్గొననున్నారు.



# అలరించిన సినీ సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్ జూన్ 29 ప్రభాతవార్త:**

స్వర సుధా మ్యూజిక్ యూనిట్ ఖమ్మం వారి 33వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సంగీత విభావరి ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో సృజనహిత డాక్టర్ వనం కృష్ణవేణి, ప్రత్యేకంగా సన్మా గ్రహీత పూసలూరి శ్రీలత లనుప్రత్యేకంగా సన్మానించారు.నెల నెల వెన్నెల అధ్యక్షులు ఎస్ కుమార్ గారు పాల్గొన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కే మాధవరావు ఉపాధ్యక్షులుగా వి.వి రెడ్డి కోశాధికారి పి.జే వినయ్ కుమార్ వేదిక పర్యవేక్షకులు పిన్నెల్లి యాదగిరి తదిత రులు కార్యక్రమంలో గాయనీ గాయకులు కీర్తన బి ప్రియాంక, వి. రేవతి, జనార్ధన్, స్వప్న, రాయ పోలు సుబ్రహ్మణ్యం ఆర్ మధు గానం చేసి ప్రేక్షకుల అందించారు .



## నిరుపేద పోడు రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

**- మణుగూరు సబ్‌డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్ల సమావేశంలో ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :**

నిరుపేద పోడురైతులను ఇబ్బందులు పెట్టొద్దని, పట్టాపొందని సాగులో ఉన్న పాతభూముల విషయంలో కూడా పోడురైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా ఇల్లందుక్లబ్ నందు మణుగూరు సబ్‌డివిజన్ ఫారెస్ట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా గిరిజనులు, గిరిజనేతర పేదలు పోడుభూములు సాగుచేసుకుంటున్నారని, ఇందులో కొన్ని భూములకు పట్టాలు వచ్చాయని, మరికొన్ని భూములకు పట్టాలు లేవని, పట్టాలులేని పోడురైతులకు ఏసమస్య వచ్చినా తనదృష్టికి తీసుకురావాలన్నారు. పోడుపట్టాలేని సాగులోఉన్న పాతపోడుభూముల విషయాన్ని రాష్ట్రముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటికి పట్టాలిప్పిచ్చే విధంగా కృషిచేస్తానని అన్నారు. అటవీశాఖ అధికారులు స్థానిక గిరిజనుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అనుకూలంగా నూతన ఆవిష్కరణాత్మక విధానాలు రూపొందించి గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. వారి జీవనప్రమాణాలు మెరుగుపరిచే విధంగా వృత్తి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. గిరిజనులు అడవుల సహజభాగస్వాములని వారి హక్కులను గౌరవించడం, వారికి తగిన న్యాయం కల్పించడం మనందరి భాధ్యత అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు ఎఫ్‌డీవో మక్సూద్, ఎఫ్ఆర్‌వోలు ఉపేందర్, రమేష్, తేజస్విని, సెక్షన్, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో బిజెపి కులాల మతాల మధ్య చిచ్చు పెడుతుంది

**- కెసిఆర్ నియంత పోకడల వల్లనే ప్రజల బుద్ధి చెప్పారు**

**- కాంగ్రెస్ తీరు మారకుంటే మూల్యం చెల్లించక తప్పదు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**




**చింతకాని ప్రభాతవార్త జూన్ 29 :**

దేశంలో బిజెపి ప్రభుత్వ కులాల మతాల మధ్య అలజడులు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు తెలిపారు ఆదివారం మండల పరిధిలో చింతకాని రాయల వీరయ్య భవనంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి చేస్తున్న విధానాలను రైతులు కావచ్చు పేద ప్రజలకు కావచ్చు ఎలాంటి వారిని రోడ్డును పడేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి విధానాలను అరికట్టాలంటే ఎర్రజెండా పార్టీలు మాత్రమే వారికి దీటుగా సమాధానం చెప్పగలరని ఆయన తెలిపారు. రైతు చట్టాలను వ్యతిరేకిస్తూ వాటిని రద్దుచేసి దేశానికి అన్నం పెట్టే రైతన్నలను రోడ్డును పడేస్తున్న దుస్థితి ఈ బీజేపీ ప్రభుత్వంలో కొనసాగుతుందన్నారు అంతేకాకుండా రాష్ట్రంలో కూడా గతంలో 9 సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇలాంటి విధానాలనే అవలంబించడం వల్లే ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఈరోజు ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. నియంత పోకడలు అలవాటు చేసుకున్న ఏ ప్రభుత్వాలుకైన ప్రజలు తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. కెసిఆర్ అనుసరించిన విధానాలను 9 సంవత్సరాల కాలంలో కొత్త పింఛన్లు గాని, కొత్త రేషన్ కార్డులు, గాని కొత్త గృహాలు, కానీ ఇవ్వకపోవడమే పేద ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారం దక్కించుకుందన్నారు. ఇచ్చిన హామీలలో మహిళలకు బస్సు సౌకర్యం తప్ప ఎక్కడ కూడా వారిచ్చిన ఆరుగారంటీలో అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి ప్రభుత్వాలు నమ్మి ప్రజలు మోసపోయారని ఆయన అన్నారు. ఇలాంటి నియంత విధానాలు అవలంబించే ప్రభుత్వాలను ప్రజల మట్టికరిస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, తోటకూరి వెంకట నరసయ్య, మడుపల్లి కిరణ్ బాబు, దేశ బోయిన ఉపేందర్ మాదినేని రవి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నెల్లూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు స్వాగతం పలికిన తహసిల్దార్

**సత్తుపల్లి జూన్ 29 ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి విధుల్లో జాయిన్ అయి తొలిసారిగా సత్తుపల్లి పర్యటనకు వచ్చిన సందర్భంగా తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దారు శివకృష్ణ వారి సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. కలెక్టర్ అనుదీప్ సత్తుపల్లి పట్టణంలోని హాస్పటల్లో మండలంలోని కొత్తూరులో ఇందిరమ్మ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు, తదితర పరిశీలించడానికి తొలిసారిగా సత్తుపల్లిలో అడుగుపెట్టిన కలెక్టర్ అనుదీప్ కు తాసిల్దార్ సత్యనారాయణ మొక్కను అందించి స్వాగతం పలికారు. పక్కన రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు జాన్మియా హరిప్రసాద్‌లు ఉన్నారు.



## పలువురి పరామర్శ

**చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ లింగస్వామి కుమారుడు గణేష్ ఇటీవల మృతి చెందారు. ఆదివారం బిజెపి నాయకులు గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగస్వామిని పరామర్శించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ నాయకులు చికెళ్ళమెట్ల అశోక్, కోనూరు సంజయ్ దాస్ గౌడ్, కన్నెబోయిన మహలింగం తదితరులున్నారు.

## చిట్యాల వాసికి డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి

**చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త**



చిట్యాలకు పట్టణానికి చెందిన ఏనుగు నరసింహారెడ్డి అదనపు కలెక్టర్ గా పదోన్నతి పొందారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా ఉన్న నరసింహ రెడ్డి కి అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. 15 రోజులలో అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. ఏనుగు నరసింహారెడ్డి ప్రస్తుతం శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి చిన్ననాటి మిత్రులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.




## మా సొసైటీకి ఇసుకర్యాంపు మంజూరు చేయాలి

**- గుండ్లసింగారం సొసైటీ సభ్యులు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :**



మాసొసైటీకి ఇసుకర్యాంపు మంజూరుచేయాలని ఎల్లమ్మతల్లి ట్రైబల్‌మహిళా సాండ్ క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ గుండ్లసింగారం మహిళలు కోరారు. ఆదివారం జిల్లాకలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు గ్రామసభ నిర్వహించకుండా గుండ్లసింగారం ఇసుకర్యాంపు నడిపితే అడ్డుకుంటామని సొసైటీసభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లసింగారం ఎల్లమ్మతల్లి సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఓబీ కంపెనీ వద్ద కార్మికుల ఆందోళన

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :**




తమకు బోనస్ డబ్బులు ఇవ్వకుండా కంపెనీ యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తుందని మణుగూరు ఏరియా ఎంఎన్‌జీఓసీలో ఆఫ్లోడింగ్ పనులు నిర్వహించే మహాలక్ష్మి కంపెనీ గేటు వద్ద కార్మికులు ఆదివారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాజమాన్యం వెంటనే స్పందించి తమకు బోనస్‌డబ్బులు ఇవ్వాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుకంటపై వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**- బీఆర్ఎస్ మణుగూరు పట్టణయూత్ అధ్యక్షులు గుర్రం సృజన్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :**



మణుగూరు మున్సిపాలిటీలోని నాయుడుకుంట కట్టపై రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు పట్టణ యూత్ అధ్యక్షులు గుర్రం సృజన్ అన్నారు. ఆయన ఆదివారం బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో నాయుడుకుంట వద్ద రోడ్లు పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. ప్రజలు రోడ్డుపై నడవలేని పరిస్థితిలో అధ్వాన్నంగా ఉందని, తక్షణమే రోడ్డుపనులు చేపట్టాలన్నారు. ద్విచక్రవాహనాలు, కాలినడకన వెళ్లేవారు జారిపడుతున్నారని, ప్రజల ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తక్షణమే రోడ్డు పనులు చేపట్టకుంటే బీఆర్ఎస్‌పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్‌నాయకులు జక్కం రజింత్‌కుమార్, బాజీ, వెంకటేష్, కోటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కి మద్దతుగా నిలవండి

అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తాము

ములుగు నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడతాము

ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులువంగ.రవియాదవ్



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు దనసరి. అనసూయ( సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ గారి సూచనలమేరకు ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం కాగా వంగ.రవి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉచిత బస్సు,500 గ్యాస్ సిలిండర్,రైతు రుణమాఫీ, రైతు భరోసా,పేద ప్రజలకు అందుబాటులో భూ భారతి చట్టం,200 యూనిట్ల కరెంటు ఫ్రీ లాంటి అనేక పథకాలను అమలుచేసింది.కావున ఈ మన ప్రజా ప్రభుత్వంలో రాబోయే స్థానిక ఎన్నికలు(వార్డు మెంబర్ నుంచి జిల్లా చైర్ పర్సన్ వరకు)స్థానిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి,అండగా నిలబడి గెలిపించాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ.రవి యాదవ్ గారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యాసం రవికుమార్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కుబుద్దీన్, ములుగు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ షకీల్, ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులు పొదాల ఓం ప్రకాష్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి లావుడియా రమేష్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు జాఫర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, బీసీ సెల్ జిల్లా నాయకులు ఓజ్జల కుమార్, పట్టణ అధికార ప్రతినిధి గుంటోజు నిరంజన్ చారి, మైనార్టీ సెల్ పట్టణ నాయకులు సలీం, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కొత్తకొండ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోకిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.

నేడు జిల్లా కేంద్రంలో జరిగేఉద్యమకారుల శాంతియుత దీక్షలను జయప్రదం చేయాలి.

తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం

ఉమ్మడి జిల్లా కో కన్వీనర్. కందిగట్ల జయ



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ,నేడు జిల్లా కేంద్రాల్లో ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతియుత దీక్షల ను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ కందిగట్ల జయ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమ కారుల మహిళా విభాగం మండలం సమావేశం మండల అధ్యక్షురాలు యాస కళమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ కందిగట్ల జయ హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులు ఎన్నో వ్యయ ప్రయాసలు, కష్టనష్టములకు ఓర్చుకొని చేసిన అనేక ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రము సాధించుకున్నామని అన్నారు. ఎందరో ఉద్యమ కారులు ఆర్థికంగా ఆరోగ్యంగా కుటుంబ పరంగా నష్టపోవారు ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ప్రభుత్వము కూడా వీరిని ఆదుకోలేదని పేర్కొన్నారు.రోజుల తరబడి నెలల తరబడి సంవత్స రాల తరబడి ఉద్యమంలో వెనుకడుగు వేయకుండా రాష్ట్రాన్ని సాధించే వరకు పోరాడి సాధించుకుందామని అన్నారు. ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానుఫెస్ట్ లో పెట్టిన ప్రకారము ప్రతి ఉద్యమకారులకి నెలకు 25 వేల రూపాయల పెన్షన్ మరియు 250 గజాల ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు.ఉచిత బస్సు ప్రయాణం హెల్త్ కార్డులు మంజూరి చేస్తామన్నారు. పైన పేర్కొన్న హామీలను విడతల వారీగా అమలు పరచాలని రాష్ట్ర ఉద్యమకారుల సంఘం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరడమైనది. ఉద్యమకారుల హామీలను అమలు పరచాలని 30 వ తారీకు జరగబోయే శాంతియుత దీక్ష కు మద్దతుగా అందరూ ఉద్యమకారులు ములుగు జిల్లా కేంద్రంలో హాజరు కాగలరని దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశమునకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి సంధ్య, ఉద్యమకారుల రాష్ట్ర మహిళా విభాగం కోకన్వీనర్ యాస పూలమ్మ , జిల్లా అధ్యక్షురాలు బత్తుల రాణి మరియు మండల ఉపాధ్యక్షురాలు యానాల ఉపేంద్ర, కార్యదర్శి సామ సమ్మక్క, కోశాధికారి సామ సరోజిని పిట్టల గీత రేగుల మల్లమ్మ పిట్టల భాగ్యలక్ష్మి మ నిమ్మల సుహాసిని దేవరపల్లి శకుంతల కొండి సుజాత తుక్కాని సుగుణ మరియు తెలంగాణ ఉద్యమ కారుల సీనియర్ నాయకులు పెండెం హేమాద్రి, కొండి రమేష్.

# నేటి ఉద్యమకారుల దీక్షను జయప్రదం చేయండి

టి యు ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చంటి.భద్రయ్య.




**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణా ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాంతి యుత నిరాహారదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు పిలుపు మేరకు ములుగు జిల్లా కేంద్రంలోనీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష కార్యక్రమాన్ని జిల్లాలోని పది మండలాలకు చెందిన ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారుల కోసం మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఉద్యమ కారుడికి ఎలాంటి షరతులు లేకుండా 250 గజాల ఇంటి అడుగు స్థలం, గుర్తింపు కార్డు, 25000 పెన్షన్ స్కీమ్, ప్రత్యేక కార్పొరేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు. .ప్రభుత్వ మెడలు వంచైన సరే హామీలను నెరవేర్చుకునే వరకు ఉద్యమ కారుల పోరాటం ఆగదని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన పోలీసులు

జాతీయ రహదారి పక్కన ముళ్లపొదల తొలగింపు

**ఏటూరు నాగారంజూన్ 29 ప్రభాత వార్త:** రోడ్డు ప్రమాదాల నివారణ కు ఏటూరు నాగారం పోలీసు లు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జాతీయ రహదారి కి ఇరువైపులా ఉన్నటువంటి ముల్లపొదలను జెసిబి సహాయం తో ఆదివారం తొలగించారు రోడ్డు ప్రమాదాల నివారణ నేపథ్యం లో, వాహన దారుల భద్రత కోసం,.ఎస్ఐ ఎన్. రాజకుమార్ నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఏటూరు నాగారం నుండి ముల్లకట్ట బ్రిడ్జి వరకు జాతీయ రహదారి పక్కన పెరిగి ఉన్న ముళ్లపొదలను జెసిబి సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనదారులకు వీక్షణానికి అంతరాయం కలిగించే విధంగా ముళ్లపొదలు పెరిగి ఉన్నాయని ఇవి రాత్రి వేళల్లో ప్రయాణించే వాహన దారులకు ప్రమాదకరంగా మారుతున్నాయని, గతంలో కొన్ని ప్రమాదాలు జరిగినందున సమస్యను గుర్తించి వెంటనే చర్యలు ప్రారంభించాం అని తెలిపారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సి న అవసరం ఎంతో ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాబాజీ, కానిస్టేబుళ్లు సుధాకర్, గోపి, విక్రమ్ లు పాల్గొన్నారు.



# పోలీసులకు చిక్కిన గంజాయి విక్రయ ముఠా..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త.



వెంకటాపురం మండలంలోని బీసీ మర్రిగూడెం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు గంజాయితో పట్టుబడిన ఘటన ఏజెన్సీ ప్రాంతంలో చర్చనీయమైంది. శనివారం సాయంత్రం వెంకటాపురం మండల పరిధిలోని బీసీ మర్రిగూడెం పరిసరాలలో గంజాయి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఆ ప్రాంతంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనపడగా వారిని పట్టుకుని విచారించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం…సాధనపల్లి మోహి(26), సంఖ్య. ప్రశాంత్ కుమార్(25), గుండమల్ల రోహిత్(24),చిడం శివరాం ప్రసాద్(21), వీరు నలుగురు కూడా వెంకటాపురం మండల వాసులని తెలిపారు.వీరితో పాటు ఉన్న అయిదవ వ్యక్తి క్నుర్స్.నీలమణికంఠ(24) అనే వ్యక్తి పారిపోవడం జరిగిందనీ ఇతను కూడా వెంకటాపురం మండలం నివాసి అని తెలిపారు.పట్టుబడిన నిందితుల నుండి1.186 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని, ఈ గంజాయి విలువ సుమారు 59,300/ రూపాయల వరకు ఉంటుందని,ఈ గంజాయిని చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో కొనుగోలు చేసి ఇక్కడికి తరలించి అమ్ముదానికి ప్రయత్నిస్తున్నట్లుగా విచారణలో తేలింది.ఈ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందనీ తెలిపారు. గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలు అమ్మినా, కొన్నా,కల్గిఉన్నా లేదా సేవించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని సీఐ బండారి.కుమార్ హెచ్చరించారు.అదే విధంగా ఇటువంటి కార్యకలాపాలకు సహకరించిన వారికి కఠిన చర్యలు తీసుకోబడతాయని వెంకటాపురం మండల ప్రజలందరికీ సీఐ బండారి.కుమార్ తెలిపారు.

# విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

(ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మండలంలోని మల్లయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన కన్నం సారయ్య అనే రైతుకు చెందిన రూ.70 వేలు విలువ గల దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం ఎద్దులను మేతకు విడిసిపెట్టినట్లుగా తెలిపారు. మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ సపోర్ట్ వైర్ కి విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా కన్నీరుమున్నీరైయ్యాడు. ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన వేడుకున్నాడు.

# ఇందిరమ్మ ఇల్లు కొరకు కలెక్టర్ కి వినతి పత్రం

గత వానకాలంలో వాగు వరద ముంపులో కొట్టుకపోయిన మాకు న్యాయం చేయాలి.

**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామ స్తుడు బండ మొగిలి తండ్రి సారయ్య గత వాన కాలంలో వచ్చిన వరద వల్ల మా ఇల్లు కొట్టుకపోయి మా అమ్మ, నాన్న, నానమ్మ వరదప్రాహంలో చిక్కుకొని చనిపోయారు. ఉండదానికి ఇల్లు లేదు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ పథకం కింద అర్హుడైన మాకు ఇవ్వకుండా వేరే వాళ్ళకి కేటాయించడంతో నాకు అన్యాయం జరుగుతుందని కలెక్టర్ కి ఇందిరమ్మ ఇల్లు కొరకు వినతి పత్రం మాకు తగిన న్యాయం చేయాలని కోరారు. కాగా వరదలు కొట్టుకుపోయిన మృతుల కుమారుల్లో ఒకరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లుగా తెలిసింది.



# భక్తి శ్రద్ధలతో బోనాలు

అశ్వారావుపేట రూరల్ జూన్ 29 ప్రభాతవార్త

బోనాల ఉత్సవాలు మండలంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. మండల పరిధిలోని గుర్రాల చెరువు గ్రామ శివారు వేంచేసి ఉన్న అమ్మవారి ఆలయంలో బోనాల వేడుకలు భక్తజన సందోహం మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వీధులలో మహిళలు పెద్ద ఎత్తున బోనమెత్తుకొని డప్పు వాయిద్యాలతో విచిత్ర పోషధారణలతో బోనాల



వేడుకలను ప్రదర్శనగా జరిపి అనంతరం అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనేకమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.










## ఎమ్మెల్యేను కలిసిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు

దమ్మపేట జూన్ 29 ప్రభాతవార్త



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండలంలోని గండుగులపల్లి జారే నివాసంలో దేవుళ్ళ కలుసుకున్న నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ స్థానిక ఎన్నికలపై ఎమ్మెల్యే తోచర్చించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సాలువాతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు బూసి పాండురంగ, కందుల వెంకటేశ్వరరావు, ములకలపల్లి ఎస్సి సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి, అన్నపురెడ్డిపల్లి ఎస్సి సెల్ అధ్యక్షులు యాదల వెంకన్న, చంద్రుగొండ ఎస్సి సెల్ అధ్యక్షులు చాపలమడుగు రాములు, అశ్వారావుపేట ఎస్సి సెల్ అధ్యక్షులు తగరం రాజేష్, దమ్మపేట ఎస్సి సెల్ అధ్యక్షులు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కమలాపూర్, ప్రభాత వార్త:

2000-01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమం గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థి జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయులు అంకతి జనార్దన్ మాట్లాడుతూ అప్పటి విద్యా విధానం, ఇప్పటి విద్యా విధానంలోని తేడాలను వివరించారు. అప్పట్లో తల్లిదండ్రులు విద్యాబోధనలో ఉపాధ్యాయులకు మద్దతు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై అంచనాలు పెంచుకున్నారని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు సంస్కారం నేర్పించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పని చేయాలని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ



ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థి జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనుబంధం, ప్రేమను ఈ కార్యక్రమంలో చూపించారు. అనంతరం పూర్వ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అట్టహాసంగా అలరించారు. 25 సంవత్సరాల తర్వాత ఇంత మంది ఒకే వేదిక పైకి చేరడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వారు మరోసారి బాల్యంలోకి వెళ్లి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంకతి జనార్ధన్, ఉపాధ్యాయులు సంపత్, గణపతి శర్మ, రవీందర్, మధునయ్య, మల్లేష్, కిషన్ రావు, పూర్వ విద్యార్థులు కృష్ణ, ఓంకార్, రాజేందర్, మోహన్, రవి, రత్నాకర్, సుమన్, అశోక్, దేవరాజు, శివరాం, ప్రవీణ్, శ్రీను పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు సింగరేణి ఉద్యోగి చేయూత...

దమ్మపేట రూరల్ జూన్ 29 ప్రభాతవార్త :



సత్తుపల్లి జేవిఆర్ ఓపెన్ కాస్టులో విధులు నిర్వహిస్తున్న ధారా భీమయ్య మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి జన్మనిచ్చిన పురిటి గడ్డలోని విద్యార్థిని విద్యార్థులకు వారం రోజులు పాటు వివిధ రకాల కూరగాయలు, ఆదివారం రోజు చికెనతో భోజనం పెట్టించి తన అభిమానాన్ని చాటుకున్నారు. విధులు నిర్వహించేది సత్తుపల్లి అయినప్పటికీ తనకు జన్మనిచ్చిన దమ్మపేట మండలం చలమప్ప గూడెం గ్రామంలోని ప్రభుత్వ యుపిఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయంగా, అలాగే అంగన్వాడి పిల్లలకు మధ్యాహ్న భోజనంలో భాగంగా వారం రోజులు కూరగాయలు అందించి తన జన్మనిచ్చిన గ్రామానికి తన వంతు తోడ్పాటు అందించి గ్రామస్తులతో శభాష్ అనిపించుకున్నారు ధారా భీమయ్య . కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి జగపతి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హెచ్ ఎమ్ పి డి శ్రీనివాస్ రెడ్డి,సిహెచ్ కనకదుర్గ, కే బాలస్వామి, జి జితేంద్ర కుమార్, టి వెంగళరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## రజక సభ్యుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

-- రజక సంఘం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి నగర్ లో ఆదివారం రజక సంఘం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక వృత్తి ధరల పెంపుదలకు, మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సంఘం ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. అలాగే ఆలయ నిర్మాణానికి దాతలు విరాళాలు అందించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొలిపాక శ్రీనివాస్ రూ. 50,000, మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్ రూ. 20,116, కొండపాక శ్రీనివాస్ రూ. 15,000, సభ్యులు నల్ల బాలరాజ్, కొలిపాక శంకర్, కొలిపాక సారయ్య, నల్ల సదయ్య రూ. 10,000 లతో పాటు దాతలు విరాళాలు అందించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ... పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కులవృత్తుల ధరలు



పెంచడం ద్వారా ఆర్థికంగా చేయూత లభిస్తుందన్నారు. సంఘ సభ్యులు కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు. అలాగే సంఘంలోని ప్రతి ఒక్కరికి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం బాధ్యులు కొలిపాక సారయ్య, కొండపాక శ్రీనివాస్, నల్ల బాలరాజు, గోపు వెంకటేశ్వర్లు, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక శంకరయ్య, రజక మహిళా సంఘం బాధ్యులు కొండపాక లక్ష్మి, నిమ్మటూరి రమ, కొలిపాక రాజేశ్వరి, గోపు శాంత కుమారి లతో పాటు సంఘ సభ్యులు, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ 25 సంవత్సరాల అనుభవాన్ని వెలుబుచ్చారు. 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు వారి అనుభవాలని, శ్రీ సరస్వతి శిశు మందిర్ నేర్పిన జ్ఞానాన్ని, జోడించుకొని మేము ఎంతో నైపుణ్యాన్ని పొందామని అన్నారు. అనంతరం వారికి చదువు చెప్పిన గురువులను సత్కరించి పూల మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ప్రబంధకారిని అధ్యక్ష, కార్యదర్శులు శ్రీలం శ్రీనివాస్, దాసరి రవీందర్, పాకాల రవీందర్ రెడ్డి, కేతుపెల్లి మాధవ



రెడ్డి, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పూర్వాచార్యులు బుర్ర శివయ్య, చెరుకు సోమయ్య, డింగరి రవి కుమార్, దూడం సాంబయ్య, త్రివెంగల ఆచార్యులు ఆకినపల్లి వర ప్రసాద్, శ్రీనివాస్, ఇనుకొండ దేవేందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, ఆచార్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ట్రాక్టర్ బ్యాటరీను అపహరించిన దొంగలు

నల్గొండ రూరల్ జూన్ 29, ప్రభాతవార్త:

నల్గొండ మండలం పెద్ద సూరారం గ్రామ శివారులోని సబ్ స్టేషన్ పక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రంలోని స్వరాజ్ ట్రాక్టర్ బ్యాటరీని శనివారం రాత్రి దొంగలు అపహరించారు. మండలంలోని ఖాజీ రామారం గ్రామానికి చెందిన కొప్పుల రమేష్ రోజువారీగా పొలం దున్ని పొలంలో ట్రాక్టర్ పెట్టి యధావిధిగా ఇంటికి రావడం జరిగింది. ఆదివారం ఉదయం ట్రాక్టర్ దగ్గరికి వెళ్లి చూడగా దొంగలు ట్రాక్టర్ బ్యాటరీని అపహరించడం జరిగింది. సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం బాధితుడు కొప్పుల రమేష్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## కుమార్తె మృతికి చిహ్నంగా పుట్టిన రోజు మొక్కలు నాటిన తల్లిదండ్రులు

**- రామానుజవరంలో విషాద సంఘటన**

తల్లాడ, జూన్ 29, ప్రభాతవార్త





ఇంటర్ ప్రథమ సంవత్సరంలో శుక్రవారం చేరి, ఆదివారం పుట్టిన రోజు జరుపుకుని తండ్రితో కలిసి వచ్చి శనివారం ఆత్మహత్య చేసుకున్న పూజిత పుట్టిన రోజు వేడుకలు జ్ఞాపికంగా మొక్కలు నాటి విషాదంలో మునిగిపోయారు. రామానుజవరంకు చెందిన శీలం పూజిత కల్లూరులో పదవ తరగతి చదివి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఖమ్మంలోని చైతన్య కళాశాలలో శుక్రవారం చేరింది. పూజిత నేటి వరకు వేరే గ్రామాల్లో హాస్టల్లో ఉండి చదువుకున్న దాఖలాలు లేకపోవడంతో ఖమ్మంలో కళాశాలలో చేరి, తిరిగి తండ్రి బైక్‌పైనే రామానుజవరంకు చేరుకుంది. అయితే ఖమ్మం వెళ్ళడం ఇష్టం లేక ఆత్మహత్యకు పాల్పడిందా అనే అనుమానాలు వ్యక్తమవుతోన్న తరుణంలో ఆదివారం ఆమె జన్మదినం కావడంతో మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు శీలం శివపార్వతి, పూజిత తల్లిదండ్రులు అయిలూరి రామకృష్ణారెడ్డి, కళావతికి ఆత్మస్థైర్యం కల్పించడం కోసం తల్లిదండ్రులతో జ్ఞాపికగా మొక్కలు నాటిస్తూ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఇంటర్‌లో చేరి రెండు రోజులు పూర్తి కాకముందే కుమార్తె శవంగా మారడంతో కుటుంబ సభ్యుల రోధనతో పాటు గ్రామస్థులు శనివారం విషన్నవదనంతో అంత్యక్రియలు పూర్తి చేయగా ఆదివారం కుమార్తె లేకుండానే మొక్కలు నాటి జన్మదిన వేడుకలు పూర్తి చేయడం కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది. కుమార్తె మృతికి చిహ్నంగా నాటిన మొక్కల ప్రదేశంలో స్మృతి వనం నిర్మించాలని నిర్ణయించారు. తండ్రి రామకృష్ణారెడ్డికి ఇద్దరు కుమార్తెలు కావడంతో కష్టపడి చదివించాలని ఖమ్మంలో చేర్పించడంతో పూజారి ఆత్మహత్యకు పాల్పడాల్సి వచ్చిందని తెలిసింది. పాఠశాలకు చెందిన వెంకప్పటయ్య, కోటేశ్వర శర్మ, స్కూల్ అసిస్టెంట్ శీలం శ్రీనివాసరెడ్డి, గ్రామానికి చెందిన నాగిరెడ్డి కార్యక్రమంలో హాజరయ్యారు.

## బొక్కల తండా గ్రామంలో బోనాల సందడి

**- భారీ ఊరేగింపుతో ర్యాలీ**

కారేపల్లి జూన్ 29 ప్రభాతవార్త:



సింగరేణి మండలం భజ్జ తండ గ్రామపంచాయతీ పరిధిలో గల బొక్కల తండా గ్రామం నందు ఆదివారం గిరిజన మహిళలు సాంప్రదాయ రీతిలో గ్రామదేవతలైన ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. ఆషాఢ మాసం సందర్భంగా రైతులు సాగు చేస్తున్న భూముల్లో అధిక దిగుబడులు రావాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని కోరుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అమ్మవారికి బోనాలను నైవేద్యంగా అర్పిస్తారు. అమ్మవారికి నైవేద్య రూపంలో సమర్పించే భోజనం. మట్టికుండల్లో, రాగికుండల్లో అన్నంతో పాటు కొన్ని సందర్భాల్లో పాలు, బెల్లాన్ని కూడా అమ్మవారికి బోనాల రూపంలో సమర్పిస్తారు. మహిళలు వేపరెమ్మలతో, పసుపు కుంకుమలతో బోనాల కుండలను అలంకరించారు గంగమ్మ తల్లికి భారీ ఎత్తున మహిళలు బోనాలు సమర్పించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. బాజా భజంత్రీలతో బోనాల సమర్పణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాందాస్ నాయక్ నారాయణ , పత్య బాబులాల్ హతిరాం రాంబాబు కుమార్ లక్మ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రత్యేక సమావేశం

**- జర్నలిస్ట్ బాబురావుకు ఘన సన్మానం**

కొణిజర్ల జూన్ 29 ప్రభాతవార్త:




స్థానిక పట్టణంలోని మానవ హక్కుల పరిరక్షణ సంస్థఆధ్వర్యంలో ఆదివారం జాతీయ అధ్యక్షులు సింగమల వెంకటరమణయ్య ఆదేశాల మేరకు రాష్ట్రచైర్మన్ డప్పే టి శ్రీనివాస్ సూచనతో ఖమ్మం జిల్లా చైర్మన్ సంక గణేష్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ,ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మోటపోతుల బాబురావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో చైర్మన్ గణేష్ మాట్లాడుతూవిద్యా సంవత్సరంలో మనకు సమీపంలో ఉన్న గురుకులాలకు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి పిల్లలకుమానవ హక్కుల పరిరక్షణ సంస్థ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి వారికి ఉన్న ఇబ్బందులను తెలుసుకొని వాటిని పరిష్కారం చేసుకునే దిశగా ముందుకు సాగాలని కోరారు. అంతేకాకుండా సంబంధించిన జిల్లా ఉన్నంత అధికారులకు మండల ఉన్నతాధికారులకు ఆయా పరిధిలోని అధికారుల దృష్టికి పాఠశాలల్లోని పిల్లల యొక్క సమస్యలను తీసుకెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా ప్రత్యేకమైన శబ్ద కనపరిచి వారు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలియజేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సూపరిండెంట్ ను కలిసి కొన్ని ప్రత్యేకమైనటువంటి వెనకబడి నటువంటి ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందినటువంటి కాలనీలో ప్రత్యేకమైనటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వారికి తెలియజేసి వారు సహాయ సహకారాలు కూడా తీసుకోవాలని చెప్పారు. అంతేకాకుండా హెచ్ఆర్సీసీ సంస్థ గురించి ఖమ్మం జిల్లా కలెక్టర్ మరియు సిపి ఇతర ఉన్నతాధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాబురావు మాట్లాడుతూ మీరు చేసే ప్రతి కార్యక్రమానికి మీ వెనక ఉండి మీకు సలహాలు సూచనలు ఇస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ గుర్రం మనోజ్ వైస్ చైర్మన్ షారుక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతల రవి జాయింట్ సెక్రెటరీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన యాదవ సంఘం నాయకులు

కొణిజర్ల జూన్ 29 ప్రభాతవార్త:



మండల పరిధిలో గల చిన్న మునగాల గ్రామానికి చెందిన కంపసాటి సత్యనారాయణ, శ్రీలత యాదవ్ దంపతుల కుమారులు సహస్ర, అవినాష్ ఉదయ్ ల ఓణీల అలంకరణ, పంచకట్టు వేడుకల ఆదివారం ఘనవైభవంగా జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ తెలంగాణ యాదవ్ మహాసభ వ్యవస్థాపకులు కూరాకుల నాగభూషణం యాదవ్, వైరా మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మ రోశయ్య యాదవ్, కోడి లింగయ్య యాదవ్ లు పాల్గొని చిరంజీవులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని దీవించి ఆశీర్వదించి, ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకొని, గ్రామనికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో చిన్నమునగాల సొసైటీ అధ్యక్షులు కంపసాటి శివ యాదవ్, యాదవ సంఘం పెద్దలు చిన్న మునగాల మాజీ ఉప సర్పంచ్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, కంపసాటి గోవిందు కంపసాటి నారాయణ, కంపసాటి కృష్ణయ్య, కంపసాటి అనిల్, పలువురు యాదవ సంఘం సభ్యులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## గంటే భాస్కర్‌ను నేటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలి

తల్లాడ, జూన్ 29, ప్రభాతవార్త :



తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 7 సంవత్సరాల పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేసిన గంటే భాస్కర్‌ను నేటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కొనియాడారు. ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఏడు సంవత్సరాల పాటు పనిచేసి ప్రజల మన్ననలు పొందారని, ఆరోగ్య శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించడంతో పాటు సిబ్బందికి ఎంతో సహకారమందించే వారని, అనేక జఠిల సమస్యల పరిష్కారానికి కృషిచేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారం, అధికారుల మద్దతుతో తాను ఏడు సంవత్సరాల పాటు పనిచేశానని, తనకు సహకరించిన మండల ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రత్న మనోహర్, డాక్టర్ విజయ్‌చందర్, డాక్టర్ భీష్మ, డాక్టర్ సురేష్, కొత్తా పెద్ద పుల్లయ్య, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి దాలంశెట్టి శ్రీనివాసరావు, రిటైర్డ్ సిఐ ఎంఏ జబ్బార్, తుమ్మలపల్లి రమేష్, అనుమోలు నాగేశ్వరరావు, ఎంపిసి మాజీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, వజ్రాల నాగేశ్వరరావు, జర్నలిస్ట్ ఎండి. బహుదూర్, లాజర్ పాల్గొన్నారు.

## కమ్మజన సేవా సమితి సర్వసభ్య సమావేశం

వైరా, జూన్29, ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ కేంద్రంలో కమ్మజన సేవా సమితి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈస మావేశానికి ముఖ్య సమన్వయకర్తలు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కమ్మజన సేవా సమితి ఫౌండర్ అడపా అప్పారావు ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్, మందడపు మధుసూదన్‌రావుల సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమ్మజన సేవా సమితి కళ్యాణ మండపం అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జున్‌రావు, ఉపాధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా చింతనిప్పు రాంబాబు, జాయింట్ సెక్రెటరీగా సూర్యదేవర శ్రీధర్, కోశాధికారిగా ఏనుగు హనుమంతరావులను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మరి కొంతమందిని ఎన్నుకున్నారు. గౌరవ సలహా మండలి అధ్యక్షులుగా శ్రీరామనేని రామస్వామి, చింతనిప్పు వెంకటయ్య, దామా వీరయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కమ్మజన సేవా సమితి అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మజన సేవా సమితి నిర్వాహకులు కట్టా కృష్ణార్జున్‌రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, చింతనిప్పు రాంబాబు, చింతనిప్పు వెంకటయ్య, శ్రీరామనేని రామస్వామి, రాంపూడి రోశయ్య, అడపా రామకోటయ్య, చింతనిప్పు మురళీధర్‌రావు, వాసిరెడ్డి రమేష్, కమ్మజన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# పీడిత ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ

## - పట్టణ ఐదవ మహాసభలో పార్టీ నేత సింగ్



**సత్తుపల్లి జూన్ 29 ప్రభాతవార్త:**

దేశంలో పీడిత ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు పిలుపునిచ్చారు. సిపిఐ సత్తుపల్లి పట్టణ ఐదవ మహాసభ పాలకుర్తి వీరయ్య కాగిత వెంకటేశ్వర్లు మహాదేవ లక్ష్మి ల అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రంలో అనేక మంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని స్వతంత్ర ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు ఈ దేశ రాజ్యాంగాన్ని దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్రలు సాగిస్తున్నారని ప్రజల మధ్య కుల మతాల చిచ్చుపెట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారని సింగ్ విమర్శించారు. తెలంగాణలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా 4500 మంది కమ్యూనిస్టు ప్రాణాలర్పించి నైజామును గద్దించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉంది అని భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ త్యాగాల పార్టీ అని ఈ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ హక్కుల కోసం అడిగిన వారిని జైల్లో వేస్తూ భారత రాజ్యాంగానికి విఘాతం కలిగించే పద్ధతుల్లో అప్రకటిత ఎమర్జెన్సీ ని నడిపిస్తుందని నరసింహారావు విమర్శించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమేనని అనేక హక్కులు చట్టాలు పోరాడి సాధించుకున్నవి మోడీ ప్రభుత్వం వచ్చాక 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతుందని కార్మిక వర్గం ఐక్యంగా జులై 9 వ తారీకు జరిగే సమ్మెలో పాల్గొని నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో సమస్యల పరిష్కరించాలని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం హమాలీ ఆటో మధ్యాహ్నం భోజన కార్మికులు అంగనవాడి ఆశ ఇంకా అనేక రంగాల్లో విస్తరించి పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అని సింగరేణి కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్మిక వర్గ రక్షణ కోసం అనేక పోరాటాల నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అని ఈ ప్రాంతంలో సిపిఐ బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు సింగరేణి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ సిపిఐ మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె రంజాన్ బి సి సిపిఐ వేంసూరు మండల కార్యదర్శి రామలక్ష్మి కాగిత వెంకటేశ్వర్లు మోతిలాల్ కోలేటి వెంకటేశ్వర్లు పిల్లి భాస్కర్ దానియేలు రాజు పూజ సీత రామారావు ఎస్.కె రహమతుల్లా ఏఐవైఎఫ్ సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే హమీద్ బి అజయ్ వేంసూర్ మండల సహాయ కార్యదర్శి కిన్నెర మారయ్య ఎర్ర జల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడు... దేవుడితో సమానం...

## - డాక్టర్ అవతారం మెత్తిన ఎమ్మెల్యే...

## - విజయవంతమైన ఉచిత మెగా హెల్త్ క్యాంప్...

## - మెగా హెల్త్ క్యాంప్ కి హాజరైన ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి జూన్ 29 ప్రభాతవార్త :**



డాక్టర్స్ డే సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ప్రైవేట్ డాక్టర్స్ సంయుక్త ఆధ్వర్యంలో తొలిసారిగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కట్టా శివాజీ ఆధ్వర్యంలో ఆదివారం సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ అవేర్నెస్ క్యాంపు దిగ్విజయంగా జరిగింది. ఈ ఉచిత మెగా హెల్త్ శిబిరానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులు చోకి ఆసుపత్రికి వచ్చిన రోగులను చివరి నిమిషం వరకు సంపూర్ణ ఆరోగ్యంతో బతికించి తిరిగిఇంటికి పంపించాలని ఉద్దేశంతోటే డాక్టర్ వైద్య సేవలు అందిస్తారే తప్ప ఏ రోగినికూడా ఇబ్బంది పెట్టాలని ఉద్దేశం ఏ డాక్టర్కు ఉండదని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్లు అందరూ ఐకమత్యంగా ఉండి ముందుకు వచ్చి ఏర్పాటు చేసి ఎంతో విలువైన మందులు ఉచితంగా అంద చేయటాన్ని డాక్టర్లు అందరికీ పేరుపేరునా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు కృతజ్ఞతలు తెలియజేశారు. శిబిరాన్ని ప్రారంభించిన తొలిత ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు డాక్టర్ అవతారం ఎత్తి శతస్కోపు చేతబట్టి పలువురిని పరీక్షించి వారి వ్యాధులకు సంబంధించిన మందులను ఆమె చేతులు ద్వారా అందించి తన వైద్యవృత్తిని చాటు కోవటం పలువురు ఎమ్మెల్యేని అభినందించారు. ప్రభుత్వ పరంగా ప్రైవేటు వైద్యులకు ఏ అవసరం ఉన్న తాము ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించటానికి ముందు ఉంటామని డాక్టర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. ఐఎంఏఆధ్వర్యంలో తొలిసారిగా ప్రైవేట్ డాక్టర్స్ ఆధ్వర్యంలో పెట్టిన ఉచితమెగా వైద్య శిబిరం విజయవంతం అయిందని, భవిష్యత్తులో మరల ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కట్టా శివాజీ అన్నారు. సత్తుపల్లిలో నూతనంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వంద పడకల ఆసుపత్రిలో వైద్య సేవలో అవసరం అనుకుంటే తాము కూడా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా డాక్టరు శివాజీ చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సత్తుపల్లి తో సహా పలు గ్రామాల నుంచి దాదాపు 130 మంది పైగా హాజరై వివిధ రకాల వ్యాధుల గురించి ల్యాబ్ టెస్టులు, పరీక్షలు చేయించు కోగా వారికి దాదాపు లక్ష 50 వేల రూపాయలు విలువైన మందులను ఉచితంగా అందజేయడం జరిగిందని డాక్టర్ శివాజీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టరు సీతారాం, ఐఎంఏ కోశాధికారి డాక్టర్ హర్షిత్, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పల్లెం రమేష్, డాక్టర్ సురేష్ రామాల, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ స్నిక్త, డాక్టర్ వెంగళరావు, డాక్టర్ చింత కిరణ్, డాక్టర్ కిరణ్, డాక్టర్ గుల్లపల్లి రమ్య, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ నవీన్, డాక్టర్ బి వి రెడ్డి, డాక్టర్ పెద్దిరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాది చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు, పింగళి శామ్యూల్ ,తదితరులు తోపాటు పలువురు వైద్యులు సిబ్బంది హాజరైయ్యారు.





# డాక్టర్స్ డే సందర్భంగా ఉచితంగా ఓపి

## - సత్యవతి కంటి ఆసుపత్రి వైద్యులు శివాజీ

**సత్తుపల్లి జూన్ 29 ప్రజాతవార్త :**



డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని ట్రీట్ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న సత్యవతి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి పరీక్షలు ( ఓపి) నిర్వహించనున్నామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, సత్యవతి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శివాజీ ఆదివారం పత్రికలకు తెలిపారు. ఆరోజు ఉచితంగా జరిగే ఓపి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు చూడనున్నారు. కంటి శుక్లాం ఆపరేషన్ చేయించుకోదలచిన వారికి కంటి అద్దంలో రాయితీ, కంటి శుక్లములకు అత్యాధునిక పాకో సర్జరీ, కంటికి ఇన్జెక్షన్స్ ( సూది) వేయకుండా, నొప్పి తెలియకుండా చుక్కలు వేసి ఆపరేషన్ చేసి కళ్ళజోళ్ళు రాయితీతో ఇవ్వనున్నట్లు డాక్టర్ శివాజీ తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణం తోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ శివాజీ కోరుతున్నారు.




# కల్లూరులో ఖరీఫ్ వరినాట్లు ప్రారంభం

**కల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త**



ఖరీఫ్ వరి నాట్లు కల్లూరు మండలంలో ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని వాచ్యానాయక్ తండా, పాయ్‌పూర్, చంద్రుపట్ల, రఘునాథగూడెం, జిడిపి పల్లి, ఎర్రబోయినపల్లి తదితర గ్రామాలలో ఖరీఫ్ సీజన్‌కు గాను 33400 ఎకరాలలో వరి నాట్లు ప్రారంభం కాగా, మరి కొన్ని గ్రామాలలో నాట్లు వేసేందుకు దమ్ము చేస్తున్నారు. గత వారం రోజులుగా పలు గ్రామాలలో దమ్ము చక్రాలతో దమ్ము చేస్తుండగా మరి కొన్ని గ్రామాలలో వరి నాట్లు వేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా గ్రామాలలో రైతులకు పలు పంటలపై అవగాహన కల్పిస్తున్నారు. ఒక్కో ఎకరాకు రూ. 30 వేల పెట్టుబడి సిద్ధం చేసుకున్నట్లు రైతులు అంటున్నారు. మరి కొన్ని గ్రామాలలో దమ్ము చేసి, రైతులు ఖరీఫ్ పంటలు సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. మండల పరిధిలో పత్తి పంట కొన్ని గ్రామాలలో 2500 ఎకరాలలో, మరి కొన్ని గ్రామాలలో పెసర పంట 70 ఎకరాలలో రైతులు సాగుచేస్తున్నారు. ఖరీఫ్ పంటలు సీజనల్లో వరి, పత్తి, పెసర పంటలను సాగుచేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ పనుల్లో నిమఘ్నమయ్యారు.

# మురళీకృష్ణ మృతికి తుమ్మల సంతాపం...

**సత్తుపల్లి జూన్ 29 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మట్టా రాఘవరావు సోదరుడు మట్టా మురళీకృష్ణ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువజనకాంగ్రెస్ నాయకుడు డాక్టరు తుమ్మల యుగంధర్ కాకర్లపల్లి గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి మురళీకృష్ణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తుమ్మల యుగంధర్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చింతలపాటి సత్యనారాయణ ఆయన స్వగృహానికి వెళ్లి మురళీకృష్ణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# తీవ్ర అనారోగ్యతో బాధపడుతున్న రాము కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త:**



అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటున్న సైకిల్ మెకానిక్ రాము ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై పనిచేసుకోలేని స్థితిలో ఉండి పూట గడవటం కష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న అంబేద్కర్ ఫౌండేషన్ సభ్యులు దాతల సహకారంతో రూ. 22,700/-లను ఆదివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భగా రాము మాట్లాడుతూ సహాయం చేసిన అంబేద్కర్ ఫౌండేషన్ సభ్యులందరికీ, దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారం కోసమే బిజెపి దైవ జపం

- సంపద సృష్టిపై దృష్టి సారించాలి
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి
- సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు

కూనంనేని సాంబశివరావు వెల్లడి




నేలకొండపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :

అధికారం కోసమే బిజెపి రామ జపం, దైవ జపం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. దేవుని మాటున ప్రజలను వంచిస్తూ మతం పేర ప్రజలను చీల్చే ప్రయత్నం చేస్తుందన్నారు. బిజెపికి అధికార యావ తప్ప దేశభక్తి అసలే లేదని కూనంనేని స్పష్టం చేశారు. నేలకొండపల్లి మండల సిపిఐ పార్టీ 17వ మహాసభ ఆదివారం ముటాపురం గ్రామంలో జరిగింది. ఈ మహాసభకు సీతారాములు, అశోక్, తాళ్లూరి శ్రీమతి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశం కోసం బిజెపి ఏమి చేసిందో చెప్పాలన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత బిజెపి పాత్ర శూన్యమన్నారు. 2002 వరకు జాతీయ జెండాను గౌరవించని బిజెపి దేశం గురించి మాట్లాడటం అక్షేపనీయమన్నారు. దేశం కోసం పేదల అభ్యున్నతి కోసం సంక్షేమం, హక్కుల కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని, త్యాగాల చరిత్ర కమ్యూనిస్టుల స్వంతమన్నారు. మోడీ రైతు, కార్మిక వ్యతిరేకి అని కార్పొరేట్ల కోసమే మోడీ ప్రధానిగా పని చేస్తున్నారని కూనంనేని విమర్శించారు. మోడీ పాలనలో దేశం ఆర్థికంగా బలపడుతుందన్న ప్రచారం శుద్ధ తప్పు అని, దేశ ప్రజల కొనుగోలు శక్తి తగ్గడంతో పాటు పేదరికం పెరిగిపోతుందని, రోజుకు రూ. 30లు సంపాదిస్తే పేదరికం లేనట్లా అని ఆయన ప్రశ్నించారు. దేశ సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందని ఇది దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమన్నారు. రాష్ట్రాన్ని పాలించిన గత పాలకులు అప్పులు చేశారని అందువలన అభివృద్ధి, సంక్షేమం ఆశించిన స్థాయిలో జరగదని అనడం సరికాదని కూనంనేని సాంబశివరావు అన్నారు. సంపద సృష్టికి కొత్త మార్గాలను అన్వేషించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు. అధికారానికి ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. మావోయిస్టులను హతమార్చడం రాజ్యహింస అని, దీనిని అమిత్ లాంటి నేతలు ప్రోత్సహించడం అమానుషమన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని అందరం ఏకమై పోరాడాలని ఆయన చెప్పారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతల ముగింపు సందర్భంగా ఐదు లక్షల మందితో చారిత్రిక సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిద్ధినేని కర్ణకుమార్, కర్నాటి భానుప్రసాద్ తదితరులు ప్రసంగించారు. మహాసభలో మల్లెబోయిన ఉపేందర్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఐ నాయకులు అజ్మీర రామ్మూర్తి, మిడికంటి వెంకటరెడ్డి, తోట రామాంజనేయులు, మారిశెట్టి వెంకటేశ్వర్లు, పాల్తీయా శ్రీను, రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాలలో గెలిపించాలి

- నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి

సుధాకర్ పిలుపు



నేలకొండపల్లి జూన్ 29 ప్రభాతవార్త :

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించాలని, ఇందు కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం కొత్త కొత్తూరు గ్రామం నందు నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను కల్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పే ఆలోచనలో ఉందని ఆయన ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా ప్రభుత్వం ఎన్నికలకు వెళ్తే బీసీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ సాధించేందుకు బీసీ లు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను బిజెపి శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి చెప్పాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు కొండ హర్షవర్ధన్, యువమోర్చా మండల కన్వీనర్ తంగేళ్ల సతీష్. కిసాన్ మోర్చా మండల కన్వీనర్ కళ్యాణం నాగేశ్వరరావు, బిజెపి మండల నాయకులు పిట్టల సూరిబాబు, మూడు రమేష్, కందరబోయిన గోపి, కొత్త కొత్తూరు బూత్ అధ్యక్షులు తోగాటి నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు

నేలకొండపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:



ఆషాఢ మాసంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని మేళ తాళాలతో గ్రామంలో ప్రదర్శనగా గంగమ్మ గుడి వరకు వెళ్లి, గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి పూజలు చేశారు. ఈ బోనాల వేడుకలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గంగమ్మ గుడి అధ్యక్షులు మన్నె రవి, మెట్టెల నాగేశ్వరరావు, మన్నె కృష్ణారావు, మేకల శీను, కూరకుల నాగేశ్వరావు, మెట్టల నరేష్, పలువురు యాదవ సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని గంగమ్మ తల్లికి పూజలు

కారేపల్లి జూన్ 29 ప్రభాతవార్త :




వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ మండల కేంద్రమైన కారేపల్లి లో సుబ్బయ్య కుంట చెరువు ఒడ్డున వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం కాంగ్రెస్ నేతలు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో యాదవులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సక్రమంగా పడి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నారు. వ్యాపారస్తులు. ఉద్యోగస్తులకు రైతు కూలీలకు అన్ని రంగాల వారికి మంచి జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో .పాలిక లింగయ్య. ఇమ్మడి సీతారాములు. చెవుల లక్ష్మీ నారాయణ. తోక లసాయి. రాసుమంటి ఉపేందర్ రాజు. చెవుల యాకయ్య. సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్. తోగర శ్రీను. జలగం ఉపేందర్. బానోతు భాను. కొమ్మూరి సురేష్ లు పాల్గొన్నారు.




# తెలంగాణ పోరాట యోధుడు బండారు వెంకయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరణ

నేలకొండపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :



తెలంగాణ పోరాట యోధుడు స్వర్గీయ బండారు వెంకయ్య కాంస్య విగ్రహాన్ని ఆదివారం రాజేశ్వరపురం గ్రామం నందు పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆవిష్కరించారు. అనంతరం బండారు వెంకయ్య కాంస్య విగ్రహంకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శీను, పైనంపల్లి, నేలకొండపల్లి పిఎసిఎస్ ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సిడిసి మాజీ ఛైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, నంబూరి సత్యనారాయణ, చాగంటి మధుసూదన్ రావు, కమదన ప్రవీణ్ ,దాసరి ఉదయ్, సిద్దేశ్వర రావు, సతీష్, శ్రీకాంత్ ,సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, దండా రంగయ్య, జటంగి వెంకన్న,బోనగిరి కిరణ్, ఏసు, బండారు వెంకయ్య కుమారుడు బండారు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మూటాపురం టూ జీళ్ళ చెరువు బిటి రోడ్డు లింకు రోడ్డు పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేలకొండపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :




రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.4 కోట్ల 40 లక్షలతో మంజూరు చేసి శంకుస్థాపన చేసిన ముటాపురం టూ జీళ్ళచెరువు బీటీ రోడ్డు కు లింకు రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ఆగ్రామ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. రాజకీయాల కు అతీతంగా గ్రామస్తు లు అందరూ రోడ్డు పనులకు సహకరిస్తున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు. ముటాపురం టూ జీళ్ళచెరువు బీటీ రోడ్డు కు లింకు రోడ్డు మంజూరు చేసి అధికారులతో చెప్పి పనులు ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మూటాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రోడ్డు కాంట్రాక్టర్ చావా శివరామకృష్ణ, మూతాపురం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు, లిఫ్ట్ ఛైర్మన్ చావా కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు, భూక్య లక్ష్మణ, గుగులోత్ చంటి, బెల్లం కృష్ణమూర్తి, గుగులోత్ సాహిత్, భూక్య నెహ్రు, టీడీపీ నాయకులు బాగం మురళీ, చావా వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ

### స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌ల నిర్వహణ



**ఖమ్మం, జూన్ 29, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్ధిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు కాంట్రాక్టు కార్మిక హక్కుల పరిరక్షణ సంఘం మద్దతు

**రుద్రంపూర్, జూన్ 29 – ప్రభాతవార్త:**

సింగరేణి ఏరియా అయినటువంటి భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్నటువంటి ప్రైవేట్ సెక్యూరిటీ గాడ్ సమస్యలపై కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం పూర్తి మద్దతుని తెలియజేయడం జరుగుతుందని కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం జనరల్ సెక్రటరీ మడి పల్లి కరుణాకర్ తెలిపారు. కొత్తగా రెడ్డి బ్రదర్స్ కాంట్రాక్టు పొందడం జరిగింది కానీ వారు మాత్రం గతంలో పనిచేసిన వారిని కాకుండా కొత్త సిబ్బందిని ఏర్పాటు చేసుకుందామనడం చట్టరీత్యా నేరమని గతంలో పనిచేసిన వారికే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డ్రెస్ కోడ్ కొత్తగా పొందినటువంటి రెడ్డి బ్రదర్స్ యాజమాన్యమే వారికి అందించాలని లేనిపక్షంలో ఈ విషయం మీద డైరెక్టర్ పా గారిని మా సంఘం ఆధ్వర్యంలో కలిసి వారికి న్యాయం జరిగే విధంగా చేయాలని వారికి వినతి పత్రాన్ని కూడా అందజేస్తామని తెలియజేసుకుంటూ ఎట్టి పరిస్థితులలో ఒక్కరు ఉద్యోగం కూడా పోకుండా అందరి ఉద్యోగాలు కల్పించే విధంగా వారికి మా సంపూర్ణ మద్దతుని తెలియజేస్తున్నామని వారికి ఎటువంటి అన్యాయం జరిగిన మా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు జిఎం ఆఫీస్ ముట్టడి కార్యక్రమాలు చేస్తామని తెలియజేయడం జరుగుతుందన్నారు.

# టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యులకు ప్లాట్లు త్వరలో రాజీవ్ స్వగృహలో ప్లాట్ల కేటాయింపులు




### జులై 10 లోగా బ్యాంకులో రెండు లక్షలు డిపాజిట్ చేయండి

### ఏలూరు శ్రీనివాసరావు విజ్ఞప్తి

**ఖమ్మం జూన్ 29, ప్రభాతవార్త**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం టి జి ఓ భవనం లో జిల్లా అధ్యక్షులు కట్ట కిషోర్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో సొసైటీ కి చిందిన పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది..ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ స్వగృహ ప్లాట్స్ అలాట్మెంట్ మిగిలిపోయిన పనినీ ఏ విధంగా చేయాలి హైదరాబాదు స్థాయిలో ఖమ్మం జిల్లాలో గెజిటెడ్ ఉద్యోగాలకు గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో ఈ ఫ్లాట్స్ ని నిర్మించాలని తెలియజేయడం జరిగింది అదేవిధంగా మొత్తం ఫ్లాట్స్ 576 ఫ్లాట్స్ కలిగి ఉన్నవి అందరిలో 1150 ఎస్ ఎఫ్ టి తో 2008 ఫ్లాట్స్ , 1450 ఎస్ ఎఫ్ టి తో 288 ఫ్లాట్స్ ఉన్నాయనీ. ఇప్పటివరకు హౌసింగ్ సొసైటీలో 975 మంది మెంబర్షిప్ తీసుకోవడం జరిగిందనీ, తీసుకున్న సభ్యులు వచ్చే నెల 10వ తారీఖు లోపు ఖమ్మంలోని ఎన్ ఎస్ టి రోడ్ లో ఉన్న ఎస్బిఐ బ్యాంకు లో 2 లక్షల రూపాయలు ఇనిషియల్ గా డిపాజిట్ చేయవలెను అలా చేసిన 576 మందికి మాత్రమే ఫ్లాట్స్ కలిగి ఉంటారని తెలిపారు. 576 ఫ్లాట్స్ వరకే రెండు లక్షల రూపాయల డిపాజిట్ అమోంటు తీసుకోవడం జరుగుతుంది ఆ తీసుకున్న సభ్యులు వారి ఏ ప్లాటు కావాలో తెలియజేస్తే అంతకుమించి ఉంటే లాటరీ ద్వారా ఫ్లాట్స్ అదేవిధంగా అపార్ట్మెంట్లో ఫ్లాట్స్ అలాట్మెంట్ చేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఎంప్లాయ్ జేఏసీ కన్వీనర్ కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ రావు, అదేవిధంగా టి జి ఓ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ హౌస్ బిల్లింగ్ సొసైటీ ట్రెజరర్ రమేష్ డైరెక్టర్స్ మహేష్ బాబు సుధారాణి డాక్టర్ సంజయ్ అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నూతనంగా టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన గంగవరపు బాలకృష్ణ జెడ్ జయపాల్ అన్నలకు ఖమ్మం జిల్లా టీజీవో జిల్లా పక్షాన ఘన సన్మానం చేయడం జరిగింది.




# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**కొత్తగూడెం, జూన్ 29 – ప్రభాతవార్త:**

జూన్ 30వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# నేడు జరిగే కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధానం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 29 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావుల పిలుపుమేరకు ఈ నెల 30వ తేది సోమవారం నాడు ఉదయం 11 గంటలకు జరగనున్న ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామం దగ్గర గల సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ 2 వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి 18 వేల కోట్ల రూపాయలతో సుమారు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని 10 శాతం పనులు మిగిలి ఉండగా 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత 18 నెలలుగా ఈ యొక్క ప్రాజెక్టు పనులను పట్టించుకోవడం మానేసిందని కానీ గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలంలోని పూసుగూడెం వద్ద నిర్మించిన పంప్ హౌస్ 2 వద్దకు వచ్చి హంగు, ఆర్భాటాలతో సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం ఆ తర్వాత మిగిలిన 10 శాతం పనులను చేయించకపోవడం ఈ ప్రాంత రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని, అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు సాగునీటిని ఈ జిల్లా రైతులకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నియోజకవర్గాలకు, వారి జిల్లాకు మరియు నల్గొండ జిల్లాకు తరలించకపోవడం బాధాకరమని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటువంటి సాగునీరు అందుబాటులో లేదని సీతారామ ప్రాజెక్టు నీరు వస్తేనే ఇక్కడి రైతులకు సాగునీరు అందుతుందని ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సాగర్ జలాలు అందుబాటులో ఉన్నా గాని భద్రాద్రి జిల్లా నుండి సాగునీరు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా తరలించుకుపోవడం బాధాకరమని తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ఆతరువాతే ఖమ్మం, నల్గొండ జిల్లాలకు తీసుకువెళ్లాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 30వ తేదీన కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమం అనంతరం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు దశల వారీగా తీవ్ర ఆందోళనలు చేపడుతామని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు తాడూరి రజాక్, కోరం చంద్రశేఖర్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, చిర్రా వెంకన్న, ఎర్రబడి శ్రీను, శ్రీకాంత్ నాయక్, సురేష్, కోటా రాంబాబు, బి ఆర్ ఎస్ నాయకులు మునీర్, మెరుపు రమేష్, రాజవరపు మురళి, తంబళ్ల శ్రీనివాస్, రిజ్వాన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.